APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | గురువారం | 16 జులై 2026 | సంపుటి : 17 | సంచిక : 305 | పేజీలు : 12 | వెల : 5/-



**అమెరికాలో టైమ్ సవరణ విధానానికి చెక్**
2లో



## మేడిగడ్డపై కేంద్రం తీరు దారుణం

- ఎన్‌డిఎస్‌ఎ రిపోర్టుపై బీఆర్‌ఎస్ మండిపాటు
- పోలవరం విషయంలో ఒకలా.. ఇక్కడ మరోలా
- రాష్ట్ర ఇంజనీర్ల నివేదికను బహిర్గతం చేయాలి
- సిసిఐని తెరిపించాలని కేంద్ర మంత్రికి వినతి
- ఢిల్లీలో మీడియాతో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

గతంలో పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే.. ఎన్డీఎస్ఏ పట్టించుకోలేదు. మేడిగడ్డ పిల్లర్ కుంగితే మాత్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని కేంద్రం తీరుపై కెటిఆర్ మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీపై నివేదిక ఇచ్చింది ఎన్డీఎస్ఏ కాదు.. ఎన్డీఏ అన్నారు. దిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఈసందర్భంగా మేడిగడ్డ విషయంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ తీరుపై కేటీఆర్ విమర్శలు చేశారు. తెలంగాణలో కోటి ఎకరాలకు పైగా నిషేధిత జాబితాలో చేర్చారు. రెవెన్యూ మంత్రి 30 శాతం వసూళ్లు చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన

మిగతా 2వ పేజీలో...

## పారిశ్రామిక రంగానికి తగిన ప్రోత్సాహం

- గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నాం
- మా ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదు
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు 9 టిఎంసిల నీటికి యత్నం
- దివిటిపల్లిలో అమరరాజా బ్యాటరీ ప్రారంభించిన సిఎం
- ఫ్యూచర్ సిటీలో అమెజాన్‌ది కీలక పాత్ర
- అత్యంత అధునాతనంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన



**మహబూబ్‌నగర్, నీలగిరివార్త :**

తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నామని, అందులో మంచివుంటే మరింత మెరుగ్గా ముందుకు సాగుతున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మా ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదని అన్నారు. గత ప్రభుత్వాల పాలసీలను మరింత మెరుగుపర్చి ముందుకు తీసుకెళ్తున్నాం అని అన్నారు. 1994 నుంచి 2004 వరకు చంద్రబాబునాయుడు, 2004 నుంచి 2014వరకు వైస్ రాజశేఖర్ రెడ్డి, 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు గత ప్రభుత్వాలు

మిగతా 2వ పేజీలో...



### ప్రభుత్వ పాఠశాలల్లోనే భవిష్యత్

- స్కూళ్ల నిర్వహణపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం
- ఇక్కడ చదివితేనే మెరుగైన భవిష్యత్
- సిఎం కావచ్చనడానికి నేనే ఉదాహరణ
- కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలకు ప్రారంభం
- క్రీడల్లోనైనా రాణించాలని సిఎం రేవంత్ హితవు

2లో



## నియోజకవర్గ సమస్యలపై బాల్కొండ ఎమ్మెల్యే దీక్ష

- ఇంట్లోనే నిర్బంధం చేసిన పోలీసులు
- పోలీసుల తీరుపై మండిపడ్డ వేముల
- వెంటనే బాల్కొండలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



**నిజామాబాద్, నీలగిరివార్త :**

బాల్కొండ నియోజకవర్గం, భీంగల్ ప్రజల దశాబ్దాల కల అయిన అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఒకరోజు నిరాహారదీక్ష చేపట్టారు. అయితే తాను తలపెట్టిన శాంతియుత 'కఠోర నిరాహార దీక్ష'ను పోలీసు బలగాలతో అడ్డుకోవడం రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక, రాక్షస చర్య అని ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజా సమస్యల సాధన కోసం తాను అహింసా మార్గంలో నిరసన తెలియజేస్తుంటే, ప్రభుత్వం పోలీసులతో ఉక్కుపాదం మోపాలని చూడటం శోచనీయమన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన

మిగతా 2వ పేజీలో...

## సమర్థవంతంగా పోక్సో చట్టం అమలు

- షాబాద్ ఘటనలో బెయిల్ రావడం పోలీసుల వైఫల్యం
- పోక్సో కేసుల్లో మరింత కఠినంగా వ్యవహరిస్తే మంచిది
- సిఎం రేవంత్‌కు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లేఖ



**హైదరాబాద్, నీలగిరివార్త :**

పోక్సోచట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు చిన్నారులపై లైంగిక నేరాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. బాధితులకు వేగవంతమైన న్యాయం అందించేందుకు పలు కీలక ప్రతిపాదనలను

మిగతా 2వ పేజీలో...



### తెలంగాణలో మరిన్ని రోజులు సర్..

- రాష్ట్రంలో సర్ నమోదుపై తాజా నిర్ణయం
- ఆగస్ట్ 3 వరకు పొడిగించిన భారత ఎన్నికల సంఘం

2లో



### ఐదుగురికి జీవిత ఖైదు

- బాలికపై అత్యాచారం కేసులో శిక్ష ఖరారు
- తీర్పు వెలువరించిన జగిత్యాల కోర్టు

2లో



### విద్యాసంస్థల్లో డ్రగ్స్ నిరోధానికి చర్యలు

- జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాల్సిందే
- ఈగిల్ అధికారులకు డిజిపి ఆనంద్ సూచన
- డ్రగ్స్ నిర్మూలనపై పోలీసులతో డీజీపీ సమీక్ష

2లో

## సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతులు

- కేంద్రంతో నిరంతర సంప్రదింపులు
- ఉమ్మడి జిల్లాకు గోదావరి జలాల తరలింపు
- ప్రధాన అంశాలపై మంత్రి ఉత్తమ్‌తో తుమ్మల చర్చ



**హైదరాబాద్, నీలగిరివార్త :**

అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు వీలైనంత త్వరగా లభించేలా కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ-రరావు తెలిపారు. బుధవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సీతారామ ఎత్తిపోతల పథకంతోపాటు సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన సమస్యలను మంత్రి ఉత్తమ్ దృష్టికి తుమ్మల తీసుకెళ్లారు. రేపు మంత్రి ఉత్తమ్ ప్రాజెక్ట్ సందర్శన వెళ్తున్న నేపథ్యంలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎంవోఈఎఫ్అండ్‌సీసీ) అనుసరిస్తున్న ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్‌వోపీ)కు సంబంధించిన అంశం సుప్రీం కోర్టు పరిధిలో పెండింగ్‌లో

మిగతా 2వ పేజీలో...

## ఐటి ఎగుమతులు ధమాల్

- దిగజారుతున్న హైదరాబాద్ ప్రభ
- గోదావరి జలాలు లిఫ్ట్ చేయకుండా బాబుకు దాసోహం
- మండిపడ్డ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్



**హైదరాబాద్, నీలగిరివార్త :**

హైదరాబాద్ అనగానే ఒకప్పుడు చార్మినార్ గుర్తొచ్చేది ..ఇపుడు ఐటీ ,ఫార్మా పరిశ్రమలకు హైదరాబాద్ పేరు గాంచిందని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. వేగంగా పురోగమిస్తు న్న నగరాలలో హైదరాబాద్ ఒకటిగా ఉన్న పరిస్థితి నుంచి రేవంత్ పాలనలో దిగజారే దాకా వెళ్తోందన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ. 2014లో 50 వేల కోట్ల రూపాయలు ఉన్న ఐటీ ఎగుమ తులను 2023లో 2లక్షల కోట్లు దాటేలా కేటీఆర్ శ్రమించారు. 3 లక్షల ఐటీ ఉద్యోగాల స్థాయి నుంచి కేటీఆర్ 9 లక్షల ఐటీ ఉద్యోగాల స్థాయికి కేటీఆర్ హైదరాబాద్‌ను మార్చారు.. ఇపుడు అందరూ సిగ్గుపడేలా పరిస్థితి మారింది. రేవంత్‌రెడ్డి 18 గంటలు కష్టపడి ఐటీ పరిశ్రమను చంపేసే పని చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌కు కాగ్నిజెంట్ రాం రాం

మిగతా 2వ పేజీలో...

## సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బోనాల పండుగ

- తెలంగాణ ఆత్మను ఆవిష్కరించే మహోత్సవం 'ఆషాడ బోనాలు
- అమ్మవార్ల కరుణాకటాక్షాలతో రాష్ట్రంలో వర్షాభావం తొలగాలి
- బోనాల పండువగా నిర్వహించేందుకు రూ. 20 కోట్లు కేటాయింపు
- 16న గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం
- రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ ఆత్మను, సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించే ఆషాడ బోనాల ఉత్సవాలు తెలంగాణకు ప్రత్యేకమైన శక్తి ఆరాధనా పండుగ అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. ఆషాడ బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల జీవన విధానం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగ కేవలం ఒక ఉత్సవం కాదు, తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే సాంస్కృతిక మహోత్సవమని మంత్రి సురేఖ అన్నారు. జూలై 16 నుంచి ప్రారంభమయ్యే బోనాల ఉత్సవాలను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాల్లోని గ్రేటర్ హైదరా బాద్ పరిధిలో ఉన్న సుమారు 3వేలకు పైగా దేవాలయాల్లో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని మంత్రి తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్స వాలు తెలంగాణ గంగా-జమున సం స్కృ తికి ప్రతీకగా నిలుస్తాయని, లౌకిక స్ఫూర్తిని చాటుతాయని మంత్రి పేర్కొన్నారు. ఆషాఢ బోనాల ఉత్సవాలు గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారికి తొలి బోనం సమర్పణతో ప్రారంభమై, ఆగష్టు 13 న హరిబౌలిలోని అక్కన్న మాదన్న మహంకాళి దేవాలయంలోని అమ్మవారికి బోనాల సమర్పణ అనంతరం ఘటాల నిమజ్జనంతో ముగుస్తాయని మంత్రి సురేఖ తెలిపారు.

## నదుల అనుసంధానంతోనే కరువు నివారణకు అవకాశం

- పెన్నా- వంశధార నదుల అనుసంధానం లక్ష్యం
- పట్టిసీమతో గోదావరి తరలింపు చేపట్టి చూపాం
- కెఎల్ రావు దార్శనికత వల్లనే అనేక ప్రాజెక్టుల నిర్మాణం
- గంగా-కావేరి నదుల అనుసంధానం చేస్తే తిరుగుండదు
- కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి
- 2027 నాటికి పోలవరం జాతికి అంకితం చేస్తామన్న చంద్రబాబు



**విజయవాడ, నీలగిరివార్త :**

నదుల అనుసంధానం పూర్తి చేస్తే.. రాష్ట్రానికి కరవు ఉండదని స్పష్టం ముఖ్యమంత్రి చంద్రబాబు చేశారు. పెన్నా-వంశధార నదుల అనుసంధానం చేయాలనేది లక్ష్యమని పేర్కొన్నారు.వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లు ఖర్చు చేసి.. 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. గంగా-కావేరి నదుల అనుసంధానం చేయగలిగితే దేశానికి తిరుగుండదన్నారు. రెండేళ్లలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై రూ.24వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని కృష్ణా- గోదావరి జలాల పవిత్ర సంగమం వద్ద జలహారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సంప్రదాయ దు-స్తుల్లో కృష్ణవేణి - గోదావరి నదుల సంగమ ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జలాలకు పుష్పమాల, వస్త్రాలు, పసుపు-కుంకుమ సమర్పించారు. కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి ఇచ్చారు. మార్చి 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. గుంటూరు ఛానల్ ఆధునికీకరణకు ఈ నెలలో శంకుస్థాపన చేస్తామని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్త-య్యాయని, ఆగస్టు 14న అనకాపల్లిలో గోదావరి జలాలకు జలహారతి ఇస్తామని ప్రకటించారు. సెప్టెంబరు 1న వెలిగొండ ఫేజ్-1 ప్రాజెక్టు జాతికి అంకితం చేస్తామన్నారు. ఎక్కడ నాకు పేరొస్తుందోనని.. నాడు పట్టిసీమ నిర్మిస్తుంటే అందరూ నన్ను విమర్శించారు.పట్టిసీమ ఒట్టిసీమ అన్నారు. విమర్శలు పట్టించుకొని ఉంటే పదేళ్లలో కృష్ణాడెల్టా ఏమయ్యేదో. వారి విమర్శలు పట్టించకోకుండా రూ.1300 కోట్లు ఖర్చు పెట్టి పట్టిసీమ పూర్తిచేశా. గోదావరి నుంచి కృష్ణానదికి 450 టీఎంసీలు తీసుకొచ్చాం. పట్టిసీమ వల్ల కరవు సీమ.. హార్టికల్చర్ హబ్‌గా తయారైంది. నీళ్లుంటే పరిశ్రమలు వస్తాయి, ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆపై ప్రముఖ ఇంజనీర్ కేఎల్ రావు 124వజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ

మిగతా 2వ పేజీలో...

# ఆర్మీ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్లు

**భూదాన్ పోచంపల్లి, నీలగిరివార్త :** భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముకి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ డిగ్రీ మహిళా కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఈ నెల 18న దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ లకు బీఎస్సీ, ఎంపీసీ, ఎం ఎస్ సి, బిజెడిసి, ఎంజెడిసి, బీకాం సిఏ, బీకాం జిబిఏ, ఎస్టీలకు ఎంపీసీ -1, బీకాం జి 2, మైనార్టీ బిజెడ్ సి -1 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అభ్యర్థులు స్క్రీనింగ్ పరీక్షకు ఈ నెల 18న ఉదయం 9 గంటల లోపు సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. కనీసం 152 సెంటీమీటర్ల ఎత్తు, కంటి చూపు, రన్నింగ్ షూస్, దుస్తుల నియమావళి, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రెండు ఫోటోలు, విద్యార్హత ఇంటర్మీడియట్ మార్కుల మెమో, ఎస్ఎస్సి, ఆధార్ కార్డ్, అన్ని ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని, అన్ని స్క్రీనింగ్ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఖాళీ సీట్ల లభ్యతకు లోబడి మాత్రమే ప్రవేశం కల్పించబడుతుందని తెలిపారు.

# తెలంగాణలో సర్.. గడువు పెంపు

**ఆగస్ట్ 3 వరకు పొడిగించిన ఎన్నికల సంఘం**



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణలో సర్ నమోదు ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్టు 3 వరకు పొడిగించింది. సెప్టెంబర్ 9 వరకు అభ్యంతరాల స్వీకరణ, అక్టోబర్ 12న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని ప్రకటించింది. ఈనెల 24 వరకు ఉన్న ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ గడువును ఆగస్టు 3వ తేదీవరకు పొడిగించింది. అనేక జిల్లాల్లో సర్‌పై అవగాహన లేక మందకొడిగా కొనసాగుతుండగా గడువు సమీపిస్తుండడంతో అనేక రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణను పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి వినతి పత్రాలు అందించాయి దీంతో స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం ఈ గడువు పొడిగింపును ప్రకటించింది. అర్హత తేదీగా అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన ఓటర్ల వివరాల సవరణను పరిగణనలోకి తీసుకుంటూ నూతన షెడ్యూల్ ను ప్రకటించింది. ఈ నూతన షెడ్యూల్ ప్రకారం బూత్ స్థాయి అధికారులు ఇప్పటికే జూన్ 25 నుంచి ప్రారంభించిన ఇంటింటి సర్వే ప్రక్రియ ఆగస్టు 3 వరకు కొనసాగుతుంది. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ పనులను సైతం అధికారులు ఆగస్టు 3 నాటికి పూర్తి చేస్తారు. ఆ తర్వాత ఆగస్టు 10న రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితా అధికారికంగా విడుదల కానుంది. అనంతరం, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేందుకు , తప్పుల మార్పులు-చేర్పులకు సంబంధించిన అభ్యంతరాల స్వీకరణకు ఎన్నికల సంఘం నెల రోజుల పాటు గడువునిచ్చింది.

# 2028 నాటికి వరంగల్ ఎయిర్‌పోర్టు పూర్తి

**బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు వెల్లడి**



**హైదరాబాద్, నీలగిరివార్త :** వరంగల్ ఎయిర్‌పోర్టును 2028 నాటికి పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఈ మేరకు కేంద్రప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందోన్నారు. అయితే ఆ క్రెడిట్ తీసుకునేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. 2011లో రైట్స్ కంపెనీ దేశంలో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు సాధ్యాసాధ్యాలపై చేసిన అధ్యయనంలో వరంగల్, కడప పేర్లు ఉన్నాయి. మోదీ ప్రభుత్వం వచ్చాక ఉడాన్ స్కీంతో ఎయిర్ పోర్టుల పెంపునకు శ్రీకారం చుట్టింది. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులకు ఆమోదం తెలిపింది. అందులో వరంగల్ కూడా ఉంది. భూసేకరణ పూర్తికాకపోవడం వల్లే ఎయిర్ పోర్టు నిర్మాణం ఇంత ఆలస్యమైంది. వరంగల్‌కు ఎయిర్‌పోర్టు వస్తోందంటే దానికి కారణం మోదీ. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు రాబోతోందని రామచందర్‌రావు చెప్పారు.

# త్వరలో కాంగ్రెస్ పార్టీ ఉద్యోగాలు!

**నామినేటెడ్ పోస్టుల భర్తీకి చర్యలు.. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ ప్రకటన**



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఈ నెలలోనే 50 నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గతంలో పనితీరు కనబరిచిన వారిని రెన్యూవల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అవుతామన్నారు. రెన్యువల్ విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. మండల కమిటీలో డీసీసీల రిపోర్ట్ ÷నైల్ అని స్పష్టం చేశారు. ఎంపీ రేణుకా చౌదరితో మాట్లాడానని మహేశ్ తెలిపారు. 'తాను మాట్లాడిన ఉద్దేశం వేరని నాతో అన్నారు. ఖమ్మంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నాయని అన్నట్లు రేణుక నాతో చెప్పారు.. కానీ ఆ వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేశారు' అని తెలిపారు. కూనంనేని మిత్రపక్షం అయినప్పటికీ అక్కడ కాంగ్రెస్ క్యాడర్ కూడా ఉందన్నారు. దానిని కాపాడుకునే ప్రయత్నంలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడి ఉంటారని చెప్పుకొచ్చారు. కూనంనేనితో తమకెలాంటి విభేదాలూ లేవన్నారు.

# బాలికపై అత్యాచారం కేసులో జీవిత ఖైదు

**ఐదుగురికి శిక్ష ఖరారు చేసిన జగిత్యాల కోర్టు**



జగిత్యాల, నీలగిరివార్త : జిల్లాలోని మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2020లో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం కేసులో ఐదుగురికి జీవిత ఖైదు శిక్ష పడిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు. నిందితులు లోకిని రాజేష్, దారంగుల సాయి కుమార్, మొగిలిపాక అనిల్ కుమార్, కుంచెపు శివ, కుంచెపు వెంకటేష్ ఈ ఐదుగురు కలిసి గ్యాంగ్ రేప్ చేసిన ఘటనలో నిందితులపై ఐపీసీ చట్టం కింద మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యిందని వివరించారు. డీఎస్పీలు గౌస్ బాబా, రవీంద్ర రెడ్డి కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి, నిందితుల పై పటిష్టమైన ఆధారాలతో ఛార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారని తెలిపారు. విచారణ సందర్భంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు సమర్థవంతంగా వాదనలు వినిపించగా, కోర్టు డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టారని తెలిపారు. కేసులోని ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి రత్న పద్మావతి నిందితులను దోషులుగా తేల్చి జీవిత ఖైదు తో పాటు , ఒక్కొక్కరికి రూ 20వేల జరిమానా విధించారని పేర్కొన్నారు. మైనర్ బాలికకు రూ. 12 లక్షలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారని వెల్లడించారు.

# అమెరికాలో టైమ్ సవరణ విధానానికి చెక్

**వాషింగ్టన్, నీలగిరివార్త :** ఏటా రెండుసార్లు గడియారాల్లో సమయాన్ని మార్చే విధానానికి స్వస్తి పలికేందుకు అమెరికా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. 'డేలైట్ సేవింగ్ టైమ్'ను ఏడాది పొడవునా శాశ్వతం చేయడం కోసం ప్రవేశపెట్టిన 'సన్ ప్రొటెక్షన్ యాక్ట్' బిల్లుకు అక్కడి ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. ప్రతినిధుల సభలో మంగళవారం జరిగిన ఓటింగ్‌లో 308-117 ఓట్ల భారీ మెజారిటీతో ఈ బిల్లు ఆమోదం పొందింది. ప్రతినిధుల సభలో ఆమోదం పొందిన ఈ బిల్లు అధ్యక్షుడు సంతకం చేస్తే అధికారిక చట్టంగా మారుతుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటించారు. తాను అధికారంలోకి వస్తే ఈ గడియారాలు మార్చే విధానాన్ని ముగిస్తానని గతంలోనే ఆయన హామీ ఇచ్చారు. ఈ చట్టం వల్ల ప్రజలకు సాయంత్రం పూట ఎక్కువ సమయం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ట్రంప్ ఈ బిల్లుపై అతి త్వరలో సంతకం చేయనున్నారు. సూర్యుడు త్వరగా ఉదయించే వేసవి నెలల్లో.. ఉదయం 4 నుంచి 5 గంటలకే ఎండ వచ్చేస్తుంది. ఆ సమయంలో చాలామంది నిద్రపోతుంటారు. చాలా వరకు సమయం నిద్రలోనే వృథా అవుతుంది. గడియారాన్ని ఒక గంట ముందుకు జరపడం వల్ల.. సాయంత్రం పూట సహజమైన సూర్యకాంతిని ఎక్కువ సమయం ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుంది.

# మాదాపూర్‌లో వరంగల్ జిల్లావాసి హత్య

- కత్తులతో దాడి చేసి కిరాతకంగా హతం
- ప్రేమించిన యువతి బంధువుల ఘాతుకం
- మృతుడు ఉప్పరపల్లికి చెందినవాడిగా గుర్తింపు

**హైదరాబాద్, నీలగిరివార్త :** నగరంలోని మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. కత్తులతో దాడి చేసి మరీ యువకుడిని కొందరు వ్యక్తులు కిరాతకంగా చంపేశారు. మృతుడు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చిన్నపల్లి భాస్కర్‌గా పోలీసులు గుర్తించారు. కులాంతర ప్రేమ వ్యవహారమే హత్యకు కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన యువతిని భాస్కర్ ప్రేమించాడు.అయితే కులం వేరుకావడంతో వారి ప్రేమను అమ్మాయి కుటుంబ సభ్యులు అగింకరించలేదు. మూడు సంవత్సరాల క్రితం అమ్మాయిని వేరే వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేశారు. పెళ్లి అయినప్పటి నుంచీ అమ్మాయికి భర్తతో తరుచూ గొడవలు జరిగాయి. దీంతో ఆమెకు భర్త విడాకులు ఇచ్చేశాడు. తన కూతురి విడాకులకు కారణం గతంలో ప్రేమించిన భాస్కర్ కారణమని అమ్మాయి తండ్రి రాజు కక్ష పెంచుకున్నాడు. గతంలో భాస్కర్‌ను చంపుతామంటూ అమ్మాయి తండ్రి, కుటుంబసభ్యులు బెదిరించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని అయ్యప్ప సొసైటీలో భాస్కర్ ఉంటున్న హాస్టల్‌కు ఐదుగురు వ్యక్తులు వచ్చారు. హాస్టల్ నుంచి కిందకు వచ్చిన భాస్కర్‌ను దుండగులు అతికిరాతకంగా కత్తులతో పొడిచి చంపేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అయితే అమ్మాయి కుటుంబసభ్యులే తన తమ్ముడిని హత్య చేశారంటూ భాస్కర్ అన్న మధు మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత రెండేళ్లుగా భాస్కర్ మా వద్ద చెఫ్‌గా పని చేస్తున్నాడు. భాస్కర్ కోసం రాత్రి పదకొండు గంటల ప్రాంతంలో కొందరు వ్యక్తులు వచ్చారు. భాస్కర్‌తో మాట్లాడాలని చెప్పడంతో గేటు బయటకు రాగానే అతడిపై దాడి చేశారు. కత్తులు, కర్రలతో కొట్టారు... దీంతో స్పాట్‌లోనే చనిపోయాడు. రెండేళ్లలో భాస్కర్ కోసం ఎవరూ రాలేదు.. రాత్రి వచ్చిన వాళ్లను మొదటిసారి చూశాము. మేము అడ్డుకునే ప్రయత్నం చేసినా వారు ఆగలేదు . 'మా పరువు తీశావ్' అంటూ భాస్కర్‌పై విచక్షణారహితంగా దాడి చేశారు' అంటూ తోటి సిబ్బంది చెప్పారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే భవిష్యత్

**క్రీడల్లోనైనా రాణించాలని సిఎం రేవంత్ హితవు**



**మహబూబ్‌నగర్, నీలగిరివార్త :** గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు చేరలేదని.. ఎక్కువ మంది ప్రైవేటుకు వెళ్లారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించామని రేవంత్ చెప్పారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఒక్కో విద్యార్థినిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ.1.08 లక్షలు ఖర్చు చేస్తోంది. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలి. చదువుల్లో రాణించకపోతే క్రీడల్లో రాణించాలి. క్రీడాకారులు మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలోని మాణిక్యాలను వెలికితీయాలి. విద్యార్థులు మైదానాల్లోనూ పోటీపడాలి. మీ భవిష్యత్తుకు నాదీ హామీ. క్రీడల్లో రాణించేవారిని ఉన్నతస్థాయిలో నిలిపే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ ప్రాంతంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతాం అని రేవంత్ అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివితే ముఖ్యమంత్రి అవ్వచ్చని... అందుకు తానే ఉదాహరణ అని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రభుత్వ స్కూళ్ళు కీలక పాత్ర పోషించాయని... చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు సీఎం రేవంత్. మొన్న గోల్డ్ మెడల్ సాధించిన ఈషా సింగ్ కు రూ.3 కోట్లు ఇచ్చామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని అన్నారు. 26వేల ప్రభుత్వ స్కూళ్లలో 18 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని..ప్రైవేట్ లో 11 వేల స్కూళ్ళు ఉంటే...33 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు సీఎం రేవంత్.

# విద్యాసంస్థల్లో డ్రగ్స్ నిరోధానికి కఠిన చర్యలు

**ఈగిల్ అధికారులకు డిజిపి ఆనంద్ సూచన**



**హైదరాబాద్, నీలగిరివార్త :** విద్యాసంస్థల్లో డ్రగ్స్‌పై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలని ఈగల్ విభాగంలోని అధికారులకు తెలంగాణ డీజీపీ సివి ఆనంద్ స్పష్టం చేశారు. డ్రగ్స్ నిరోధించడంపై బుధవారం డీజీపీ కార్యాలయంలో ఈగల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో 'యాంటీ డ్రగ్స్ అండ్ సేఫ్టీ కమిటీలు' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి విద్యాసంస్థలో క్యాంపస్ సేఫ్టీ కో ఆర్డినేటర్ నియామకం తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అవసరమైతే గుర్తింపును రద్దు చేసేందుకు సిఫార్సు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతతోపాటు డ్రగ్స్ నివారణ చర్యలపై సేఫ్టీ కమిటీలు ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీసు, విద్య, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను డీజీపీ ఆదేశించారు. విద్యార్థులకు సైకాలజిస్టులు, కౌన్సెలర్ల సేవలను అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. అలాగే తల్లిదండ్రుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. పోలీసు, విద్య, ఆరోగ్య శాఖల సమన్వయంతో డ్రగ్స్ రహిత తెలంగాణె లక్ష్యమని డీజీపీ ఆనంద్ తెలిపారు. డ్రగ్స్ రహిత విద్యాసంస్థల కోసం త్వరలోనే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ విడుదల చేయనున్నారు.

# మేడిగడ్డపై కేంద్రం తీరు దారుణం

.. మొదటిపేజీ తరువాయి



హామీలకు చేస్తున్న పనులకు పొంతన లేదు. కాళేశ్వరంపై ఆయన పగ బట్టి వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ఇంజినీర్లు ఇచ్చిన నివేదికను బయట పెట్టాలని కెటిఆర్ ఢిల్లీలో మీడియాతో అన్నారు. గత రెండేళ్లలో కేసీఆర్ ఏ ఒక్కరి పేరు పెట్టి విమర్శలు చేయలేదు. రేవంత్‌కు మాత్రం.. కేసీఆర్ పేరు తలవని రోజు లేదు. రెండు రోజులు ఢిల్లీలోనే ఉన్న సీఎం..ఎన్డీఎస్ఏ అధికారులను ఎందుకు కలవలేదన్నారు. ఎన్డీఎస్ఏ ప్రాథమిక నివేదికకు.. తుది నివేదికకు చాలా వ్యత్యాసం ఉంది. మేడిగడ్డపై చూపిన శ్రద్ధ.. మిగతా రాష్ట్రాలపై ఎందుకు చూపలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ పనితీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. ఎల్‌నినో పరిస్థితుల్లోనూ నీటి సమస్య రాకుండా ఆ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ క్లిష్ట సమయంలోనూ పట్టిసీమ నుంచి నీటిని ఎత్తిపోస్తూ రైతుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తోందని చెప్పారు. ఈ విషయంలో ఆ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత.. తెలంగాణ ప్రభుత్వం ఇవ్వట్లేదన్నారు. సముద్రంలోకి పోయే నీటి వినియోగానికి ఏపీ అన్ని ప్రయత్నాలు చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసి ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కేటీఆర్ బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 1980వ దశకంలో ఏర్పాటు చేయబడ్డ సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ప్లాంట్ ఒకదశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. రాబోయే 100 సంవత్సరాల వరకు మీకు మైన్ స్టోన్ రిజర్వులు కూడా మీకు ఉన్నాయి. 4 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఉన్న ఈ ప్లాంట్‌ను నడిపేందుకు అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయన్నారు. గతంలో 2019లో కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా మాటిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ప్లాంట్‌ను తప్పకుండా తెరిపిస్తామని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చెప్పారు. ప్లాంట్‌ను తెరిపిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం కూడా మాటిచ్చారు. కానీ ఈ రోజు ఆదిలాబాద్ సీసీఐని తుక్కు కింద అమ్మేస్తున్నరని వారికి వివరంగా చెప్పడం జరిగిందన్నారు.

## సమర్థవంతంగా పోక్సో చట్టం అమలు

.. మొదటిపేజీ తరువాయి

ఆయన లేఖలో పొందుపరిచారు. తెలంగాణలో జరిగిన షాబాద్ ఘటనను ఉదాహరణగా ప్రస్తావించిన పవన్, బెయిల్‌పై విడుదలైన నిందితుడు ఆరుగురిని హత్య చేసిన సంఘటన తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. పోక్సో కేసుల్లో నిందితుల బెయిల్‌ను మరింత కఠినంగా పరిశీలించాలని, బాధితులు మరియు వారి కుటుంబాలకు పటిష్టమైన భద్రత కల్పించాలని సూచించారు.

## సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతులు

.. మొదటిపేజీ తరువాయి

ఉండటంతో మార్చి 2023 నుంచి ప్రాజెక్టు పనులు నిలిచిపోయిన సంగతిని గుర్తుచేశారు. ఈ న్యాయపరమైన చిక్కులు వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా, పర్యావరణ అనుమతులు మంజూరయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్థాయిల్లోనూ కృషి చేస్తోందని వివరించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో సమన్వయంతో పనిచేస్తూ, కేంద్ర మంత్రులు, శాఖలు, అధికారుల వద్ద అన్ని విధాలుగా ప్రయత్నాలు కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. అనుమతులు లభించిన వెంటనే పనులు పునఃప్రారంభమై, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైతాంగానికి సాగునీటి ప్రయోజనాలు త్వరితగతిన అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

# ట్రైబల్ ఏరియా హాస్పిటళ్ల అభివృద్ధి

.. మొదటిపేజీ తరువాయి

తీసుకువచ్చిన పాలసీలను మా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు. గత ప్రభుత్వాల పాలసీల్లో ఉన్న మంచి మేం కూడా ప్రోత్సహిస్తున్నాం.. మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమరరాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్‌ను రేవంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ప్లాంట్ ఆవరణలో ముఖ్యమంత్రి మొక్క నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరరాజా అద్భుతమైన పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేసిందని, 1983 లో అమర రాజా చిత్తూరు జిల్లాలో మొదటిసంస్థను ఏర్పాటు చేసిందన్నారు. అమర రాజా సంస్థ ఏర్పాటు చేసి 40 యేళ్లు అవుతోందన్నారు. అమర రాజా గ్లోబల్ సంస్థ.. అంటూ అమర రాజా కు దేశంలో పోటీ లేదన్నారు. చైనా, జపాన్, జర్మని, కొరియా లాంటి దేశాలనుఆదర్శంగా తీసుకుని అమర రాజా సంస్థ పనిచేస్తోందన్నారు.

**ఫ్యూచర్ సిటీలో అమెజాన్‌ది కీలక పాత్ర**

రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెట్టుబడులపై ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటాసెంటర్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. అమెజాన్ డేటా సెంటర్ ఫ్యూచర్ సిటీలో కీలక పాత్ర పోషించనుందని అన్నారు. అత్యంత అధునాతన నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఇక్కడ మరిన్ని పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం ఉండాలనేది మా లక్ష్యం. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాన్ని చేరుకుంటాం. ఐఎస్‌బీ, నల్సార్ సహా అనేక సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం.. అని పేర్కొన్నారు.

## ఐటి ఎగుమతులు ఢమాల్

.. మొదటిపేజీ తరువాయి

అన్నది.. 15 వేల నుంచి 20 వేల ఉద్యోగాలు కల్పించే కాగ్నిజెంట్ విశాఖకు తరలుతోంది. కాగ్నిజెంట్‌ను రెండు చోట్ల విస్తరించేలా గతంలో రెండు ఎంఓయూలు కుదిరాయి. అయినా కాగ్నిజెంట్ హైదరాబాద్ నుంచి విశాఖకు మారుతోంది. లోకేష్ దగ్గర ఉన్న మంత్ర దండం ఏమిటీ..? రేవంత్ దగ్గర లేని దేమిటన్నారు. 7 వేల ఐటీ ఉద్యోగాలు తగ్గాయని భట్టి అసెంబ్లీలోనే చెప్పారు. రేవంత్ రెడ్డి ఉద్యోగాలను మింగేస్తున్నారు.కేటీఆర్ సగటున 60వేల ఉద్యోగాలు పెంచితే రేవంత్‌రెడ్డి 6వేల ఉద్యోగాలు తగ్గిస్తున్నాడు. ఇప్పటికే లక్షా 20 వేల ఉద్యోగాలు కోల్పోయాం. మంత్రి శ్రీధర్ బాబు పరిస్థితి కుడిదిలో పడ్డ ఎలుకలా తయారైంది.. మాట్లాడితే మంత్రి పదవి పోతుందనే భయం ఉందన్నారు. ఐటీ మీద ఆధార పడుతున్న వారి పరిస్థితి ఏమిటీ? అని ప్రశ్నించారు.

# నియోజకవర్గ సమస్యలపై బాల్కొండ ఎమ్మెల్యే దీక్ష

.. మొదటిపేజీ తరువాయి

ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరై, దాదాపు 75 శాతం పనులు పూర్తి చేసుకున్న భీంగల్ 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే, భీంగల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు పూర్తి చేయాలని, మూతపడిన భీంగల్ బస్‌డిపోను పునఃప్రారంభించాలని కోరారు. గత మున్సిపల్ ఎన్నికల ముందు రూ. 12 కోట్ల నిధులతో ప్రారంభించిన సీసీ రోడ్ల నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పెండింగ్ పనుల సాధన కోసమే 15వ తేదీన చుక్క మంచి నీరు కూడా ముట్టకుండా ఒక రోజు కఠోర నిరాహార దీక్షకు పూనుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ఎలాంటి రాస్తారోకోలు, ధర్నాలు చేయకుండా, తనకు తాను శిక్ష వేసుకుంటూ అత్యంత శాంతియుతంగా ఒకరోజు దీక్ష చేస్తానని ప్రకటిస్తే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతోందని ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. తాను ఉదయం నిద్రలేవక ముందే, కనీసం స్నానం కూడా చేయకముందే వందలాది మంది పోలీసులు తన ఇంటిని చుట్టుముట్టి తనను బయటకు వెళ్లనివ్వకుండా గృహ నిర్బంధం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ కార్యకర్తలను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేసి జైళ్లలో పెడుతున్నారని, భీంగల్ లో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని తొలగించి, ఫ్లెక్సీలను సైతం చించేయడం ప్రభుత్వ రాక్షసత్వానికి నిదర్శనమన్నారు.

## నదుల అనుసంధానంతోనే కరువు నివారణ

.. మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. శ్రీశైలం, నాగార్జునసాగర్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టుల నిర్మాణంలో కేఎల్ రావు కీలకపాత్ర పోషించారు. ఆయన విజయవాడలో జన్మించడం మన అదృష్టం. ముగ్గురు ప్రధానుల దగ్గర పనిచేసిన గొప్ప వ్యక్తి. నీళ్లు ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి జరుగుతుంది.ఆంధ్రప్రదేశ్‌కు అన్నపూర్ణగా ఖ్యాతి గడించిందటే కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలే కారణం. శ్రీశైలం, నాగార్జునసాగర్ నిర్మించకుంటే ఏపీ ఇబ్బంది పడేది. ఏడాదిలో పట్టిసీమ పూర్తి చేసి కృష్ణాడెల్టాను కాపాడిన ఘనత తెలుగుదేశం పార్టీదని వివరించారు. 80 టీఎంసీలతో 13 లక్షల ఎకరాలు స్థిరీకరించాం. గోదావరి నుంచి ఏటా 2వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తాయి. ఏడాదిలో గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి.. కియా ఫ్యాక్టరీ ఏర్పాటు చేశాం.. అనిపేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాలల నిర్మాణానికి ప్రారంభోత్సవం.

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:**

మండలంలోని వల్లాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మూత్రశాలలు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రధాన ఉపాధ్యాయురాలు తెలపగా సర్పంచ్ కేశగాని సరిత లక్ష్మణ్ త్వరలో మూత్ర శాలల నిర్మాణం చేస్తామని మాట ఇచ్చారు. వారం రోజులు తిరగకుండానే అధికారుల నుండి అనుమతి తీసుకొని మూత్ర శాలల నిర్మాణం చేపట్టడానికి అనుమతులు తెచ్చారు. పాఠశాలలో మూత్రశాల నిర్మాణానికి ఎంపీడీవో మల్సూర్ నాయక్,పంచాయతీ రాజ్ ఏఈ లావణ్య లను ఆహ్వానించి వారి సమక్షంలో సర్పంచ్ కేసగాని సరిత లక్ష్మణ్ మూత్రశాలల నిర్మాణానికి బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరిత లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతులను కల్పించి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రణబోతు. మల్లారెడ్డి, ఉప సర్పంచ్ కోట చంద్రశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలూరి సూరమ్మ, ఉపాధ్యాయులు పసుపులేటి ఉపేందర్, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అక్క అవగాహన సదస్సు

**-కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పోలీసు అక్క అవగాహన సదస్సు.**

**-మద్దిరాల పోలీస్ అక్కగా మహిళా పోలీస్ అధికారి ప్రియాంక.**

**-మహిళా బాలికల భద్రత రక్షణ పై అవగాహన సదస్సు.**

**మద్దిరాల నీలగిరి వార్తలు జూలై 16**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో పోలీసు అక్క అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం పోలీసు అక్క అవగాహన సదస్సు నిర్వహించారు సూర్యాపేట జిల్లా పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా మద్దిరాల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు పోలీసు అక్క ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమం ఎస్సై వీరన్న పోలీస్ సిబ్బంది పోలీస్ అక్క మహిళా పోలీస్ కానిస్టేబుల్ ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహిళ సాధికారత ప్రాధాన్యతను వివరించారు పోలీసులు ఎల్లప్పుడూ మహిళలకు బాలికలకు స్నేహపూర్వకంగా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు వేధింపులు ఇతర సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా పోలీసులను ఎలా ఆశ్రయించాలో తెలియజేశారు మహిళా సమస్యల పరిష్కారంలో కౌన్సిలింగ్ సరైన మార్గదర్శకత్వం (గైడెన్స్) ద్వారా పోలీసులు తీసుకునే అనుకూల విధానాలను విద్యార్థులకు వివరించారు విద్యార్థినులు చదువుతోపాటు తమ హక్కులు రక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు ఈ




కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలి నడిగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని, ఆయనపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని కోరుతూ బుధవారం నడిగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పల్ల నర్సిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సింది పోయి, రైతాంగ సమస్యలపై ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. రైతులకి సాగు నీళ్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రశ్నించగా. ఏముంది కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు మరియు రైతుల రక్తాన్ని పొలాలలో చల్లితే పొలాలు పంటలు పండుతాయి అని చెప్పి అనటం రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి హుందాతనం, సంయమనం పాటిస్తూ మాట్లాడాల్సిన బాధ్యత ఉందని, ప్రజలను రెచ్చగొట్టేలా లేదా రాజకీయ విద్వేషాలను పెంచేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో ఉద్రిక్త పరిస్థితులకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రభుత్వం, పోలీసు శాఖ వెంటనే స్పందించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు భువనగిరి ఉపేందర్, బొల్లెపల్లి వెంకన్న, వెంకన్న, గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్కె జలీల్, పోటు ప్రసాద్, ఏకుల నారాయణ, మేకల వీరబాబు, ఎండి రఫీ, వల్లెపు శ్రీనివాస్, ఎండి మౌలానా, దున్న రవి, డాక్టర్ సైదులు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# ఇల్లందుల బుచ్చి రాములు ను పరామర్శించిన ఎస్. రాము చౌహాన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన శ్రీ షిరిడి సాయిబాబా జ్ఞాన సరస్వతి దేవాలయ ముఖ్య సలహాదారుడు ఇల్లందుల బుచ్చి రాములు (ఇల్లందుల శ్రవణ్ కుమార్ )తండ్రి ఇటీవల ఆరోగ్య సమస్యలతో సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్న విషయాన్ని మలక్ పేట ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ బుధవారం ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య విషయాలను తెలుసుకొని శ్రవణ్ కుమార్ తో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ఆరోగ్యం కుదుటపడుతుందని తన తాతగారి యొక్క ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆ భగవంతుని యొక్క కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన స్వయంగా డిశ్చార్జి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతి మనిషిలో దైవగుణం, దాన గుణం, సేవ తత్పరత ఉండాలని సాటి మానవుల పట్ల సోదర భావం కలిగి ఉండాలని అన్నారు తన తండ్రిని పరామర్శించిన రాము చౌహాన్ కు కృతజ్ఞతలు తెలియజేసిన శ్రవణ్ కుమార్ నేటి సమాజంలో మానవ విలువలు నానాటికి దిగజారిపోతున్నటువంటి తరుణంలో సాటి మనిషి పట్ల రాము చౌహాన్ చూపించే ఆప్యాయత, ప్రేమ తాను తన జీవితంలో చూడలేదని గొప్ప స్నేహితుడే కాకుండా మంచి మనసున్న వ్యక్తిగా తాను అభివర్ణిస్తున్నానని అన్నారు. మనస్ఫూర్తిగా రాము చౌహాన్కృతజ్ఞతలు చేసినట్లు శ్రవణ్ కుమార్ తెలిపారు.



# అథ్లెటిక్స్ విజేతను అభినందించిన ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**

చైనాలో జరిగిన ఆసియా అండర్ 23 అథ్లెటిక్స్ 4ఇ400 మీటర్ల మహిళా రిలే లో బంగారు పతకం సాధించిన డిండి గ్రామానికి చెందిన విద్యార్థినిని ప్రవళికను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ బుధవారం శాలువాతో సన్మానించి అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు నియోజకవర్గం నుంచి దేశమే గర్వించదగిన విధంగా ఎదిగిన విద్యార్థినిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మైనంపల్లి సర్పంచ్ కోర్ర రామ్ సింగ్ సైతం అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఉమ్మడి నల్గొండ జిల్లా బావోజి ల అర్చక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ అర్చక బావోజిల జిల్లా అర్చక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే బాలునాయక్ కి వారి కార్యాలయం నందు బావోజిల అర్చక సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక అయినందున వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం భావొజీల సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వారి యొక్క సమస్యను పరిష్కరించాలని మరియు ఇంకా రిజిస్ట్రేషన్ కానీ దేవాలయాలను రిజిస్ట్రేషన్ చేయించి బావోజిల దూపదీప పథకం వర్తింపచేసేలా సహకరించాలని ఎమ్మెల్యేకి కోరడం జరిగింది... విషయంపై ద్వారా ఎమ్మెల్యే బాలునాయక్ వెంటనే స్పందించి సంబంధిత ఎండోమెంట్ కమిషనర్ అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కారం చేస్తానని గిరిజన బావాజీ లను అందరిని ధూప దీపం పథకం వర్తింపజేసేలా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది



# దేవరకొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా మరోమారు ఎన్నికైన వైయస్ కరుణాకర్

## అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన జర్నలిస్టులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా మరో మారు ఏకగ్రీవంగా వైయస్ కరుణాకర్ ఎన్నికయ్యారని గౌరవాధ్యక్షులు గాదె గిరిధర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం దేవరకొండ జర్నలిస్టు లు ముసిని అంజన్, పగిడిమర్రి యాదగిరి ,బత్తుల సురేష్ లు ఆయనను శాలువతో సన్మానించి సీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ గత పర్యాయం అధ్యక్షులుగా పనిచేస్తూ తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికై జర్నలిస్టుల ఐక్యతకు నిలిచారని తెలిపారు. రాబోవు రోజుల్లో ప్రెస్ క్లబ్ అభివృద్ధితోపాటు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ మరెన్నో పదవులు అధిరోహించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.



# గ్రామ గ్రామాన మాజీ ఎంపిపి సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి ప్రతినిధి,నీలగిరి వార్త**

కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. పలు గ్రామాల్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జనవేన సదయ్య, ఏం సి చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సర్పంచి బంగారి రమేష్ తో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సారయ్య గౌడ్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవడంతో పాటు మరిన్ని పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు.



# అన్నంలో రాళ్లు, నాసిరకం వంటలు

## వాంకిడి మండలం ఖమన ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుని నిర్లక్ష్యం

## ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్

**నీలగిరి వార్త ,వాంకిడి,15 జూలై 2026**

వాంకిడి మండలం ఖమన గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న భోజనంలో రాళ్లు, నాసిరకం వంటలు వడ్డిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. పాఠశాల ఉపాధ్యాయుని నిర్లక్ష్యం వల్లనే ఇలా జరుగుతుందని గ్రామ పంచాయతీ సర్పంచ్ గెడ్డం సునీత, ఉప సర్పంచ్ లోబడే లాహుకుమార్ మండిపడ్డారు.విద్యార్థులు చెప్పడంతో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది వెంటనే పాఠశాలకు వెళ్లి పరిశీలించారు. అన్నంలో రాళ్లు, నాణ్యత లేని కూరలు ఉన్నట్లు గుర్తించారు. వంట వండే వారు విద్యార్థులతో ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని విద్యార్థులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ విషయంలో బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఆందోళన చేస్తామని సర్పంచ్ గెడ్డం సునీత హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడవద్దని అధికారులను కోరారు.

## దుర్వాసన భరితంగా ఉన్న కోళ్ల ఫారం తరలించాలని జర్పుల తండా గ్రామస్తుల ధర్నా

**దేవరకొండ నీలగిరి వార్త**

చింతపల్లి మండలం ఉమ్మంతల పల్లి జరుపుల తండా శివారులోని కోళ్ల ఫారం ను తరలించాలని రహదారిపై గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. కోళ్ల ఫారాల నుండి వస్తున్న దుర్వాసన ఈగలతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ సర్పంచ్ జరుపుల రామ్ లాల్ అన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల నలుగురు మృతి చెందారని పాఠశాలలోని చిన్నారులు ఈగల కారణంగా రోగాల బారిన పడుతున్నారని తినే ఆహార పదార్థాలపై ఈగలు వాలి ఆహార పదార్థాలు విషతుల్యం అవుతున్నాయని తెలిపారు కోళ్ల ఫారం ను తొలగించాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవో ఎమ్మార్వో పోలీస్ అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు. తక్షణమే తొలగించాలని కోరుతూ పెద్ద ఎత్తున రోడ్డుపై బేటాయించి నిరసనలు తెలియజేశారు తొలగించని పక్షాన తాము దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సంఘటన స్థలానికి ఎంపీడీవో ఎస్సై చేరుకొని ధర్నా విరమింప చేయాలని కోరగా గ్రామస్తులు ససేమీరా అనడంతో అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈ ధర్నాలో ఉపసర్పంచ్ జయలాల్ గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.



## ఉమ్మడి నల్లగొండ జిల్లా బంజారా బావోజీల అర్చక సంఘం అధ్యక్షుడిగా నేనావత్ కిషన్ బావోజి శ్రీను నాయక్ ఎన్నిక

**దేవరకొండ నీలగిరి వార్త**

బంజారా బావోజీల అర్చన సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా నేనావత్ కిషన్ బావోజి శ్రీను నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఇస్లావత్ శక్రు బాబూజీ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నేనావత్ కిషన్ బావోజి శ్రీను నాయకులను అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశారు. బావోజీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే గౌరవ వేతనాన్ని పెంచాలని ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా బావోజి లు దేవాలయాలలో అర్చనలు చేస్తున్నారని ఆ దేవాలయాలు రిజిస్ట్రేషన్ కు నోచుకోబడలేదని వాటిని సైతం గుర్తించి అర్చన భావజీలకు గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. దేవాలయాల వద్ద అర్చన భావోజీలకు ప్రత్యేక నిండు నిర్మించాలని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు పాస్ అందించాలని ప్రభుత్వం ఐడెంటి కార్డులు ఇవ్వాలని కోరారు .ఈ కార్యక్రమంలో పీఏ పల్లి అధ్యక్షుడు రామవతు సీతారాం బావోజి , లచ్చి బావోజి, దేవరకొండ మండల అధ్యక్షుడు నేనావత్ రాజు బావోజి నేనావత్ రవి , కే, దీప్లా, ఎన్. దేవుడు, చందంపేట అధ్యక్షుడు కే బాబులాల్ బావోజి, ఎన్. చంద్రబాబు , కే .చిన్న, కొండమల్లేపల్లి అధ్యక్షుడు ఆర్. హథిరాం బావోజి , ఆర్. బన్య, చింతపల్లి అధ్యక్షుడు జరుపుల దస్రుబావోజి, నేరగోమ్ము అధ్యక్షుడు ఇంద్రవత్ నవ్య బాబూజీ , డిండి అధ్యక్షులు మంకుతా బావోజి , కిషన్ బావోజి, దేవరకొండ నియోజకవర్గ భావజీలు పాల్గొన్నారు.



## నాగర్ కర్నూల్ జిల్లా నార్లాపూర్ పంప్ హౌస్లో ట్రయల్ రన్ ప్రారంభం

**నీలగిరి వార్త**

నార్లాపూర్ రిజర్వాయర్ వద్ద మొదటి యూనిట్ పంపన్ను విజయవంతంగా నడిపిన ఎత్తిపోతలకు లైన్ క్లియర్ ఇంజినీర్లు కృష్ణా జలాల వారానికి ఒకటి చొప్పున మిగిలిన మూడు పంపులకు వెట్రన్ నిర్వహించాలని అధికారులకు ప్రతిపాదన ఉమ్మడి మహబూ బనగర్ జిల్లా ప్రజల దశాబ్దాల కల పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమయ్యింది. నాగర్కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని నార్లాపూర్ రిజ ర్వాయర్ వద్ద ఈ ప్రాజెక్టులో కీలకమైన ఒకటో నెంబర్ మోటా ర్ యూనిట్1 వెట్ రన్ మంగళవారం విజయవంతంగా పూర్త యింది. దీంతో నార్లాపూర్ రిజర్వాయర్ కృష్ణా జలాల ఎత్తిపో తలకు లైన్ క్లియర్ అయింది. ఇటీవల ఫస్ట్ పంప్ వెట్ రన్ ని ర్వహించే క్రమంలో కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో అప్రమత్తమైన నీటిపారుదల శాఖ అధికారులు, ఇంజనీ రింగ్ నిపుణులు, ఏజెన్సీ ప్రతినిధులతో కూడిన ప్రత్యేక టెక్నిక ల్ టీమ్ రంగంలోకి దిగింది. రాత్రింబవళ్లు శ్రమించి పంపింగ్ సిస్టమ్లోని సాంకేతిక లోపాలను విజయవంతంగా సరిచేశా రు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో తరువాయి 9లో మొదటి పంప్ ఆన్ చేయడంతో ఎగసిపడుతున్న జలాలు పాలమూరు పూర్తిచేస్తాం రైతుల పాదాలు కడుగుతాం పాలమూరు ఎత్తిపోతలకు ఎన్ని నిధులైనా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం



# చాప కింద నీరులా అవినీతి చేపలు

**- జిల్లాలో దొరకని దొంగలు ఎందరో...**

**- పట్టుబడుతున్నా అధికారుల ఆలోచనల్లో మార్పు రాదాయే...**

**- అధికారుల్లో మార్పుకు ప్రజలల్లో చైతన్యమే మందు.....**

**పెదపల్లి ప్రతినిధి,నీలగిరి వార్త**





పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ శాఖలో అసిస్టెంట్ ఇంజినీర్ గా పని చేస్తున్న కల్లేపల్లి సతీష్ కుమార్ మంగళ వారం లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్హ్యాండెడ్గా పట్టుకు న్నారు. గత మూడు నెలల క్రితం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మండల వ్యవసా య అధికారి లంచం కేసులో పట్టుబడ్డారు. ఇలా చెప్పుకుంటూ పోతే మిగిలైన అధికారుల్లో భయం, భాద్యత లేదుకదా దర్జాగా తమ పని తాము చేసుకుంటున్నట్లుగా అధికారుల వ్యవహార శైలి ఉన్నది. నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు అన్న చందంగా అధి కారులు వ్యవహరిస్తున్నా రనే మాటలు నిజం చేస్తున్నారు కొంతమంది అధికా రులు. ప్రభుత్వం వేలల్లో జీతాలు ఇస్తూ, అలావెన్స్ లు, భత్యాలు ఇలా చెప్పు కుంటూ పోతే లాభాలు తక్కువేం లేదు. అయినా మళ్ళీ కుక్క బుద్ది చూపించడం మానడం లేదు. సమాజంలో పరువు, హోదాను మరిచి ఇలా దిగజారు తున్నారు. ఇలాంటి వారికి చట్టాల లొసుగులు బాగా కలసి రావడం, రాజకీయ నాయకుల అండదండలు ఒక వరంగా మారుతున్నాయి. దీంతో వారు డబ్బులు ఖర్చు పెట్టుకొని చాటు మాటుగా మళ్ళీ ఉద్యోగం పందు తున్నారు. కోర్టులో కేసు ట్రయిల్ కు వచ్చే వరకు ఉండేదేవరో పోయే దేవరో. ఇలా భయం లేని వ్యవస్థ వల్ల అన్ని వర్గాల ప్రజలు ఈ లంచం భూతానికి తలోగ్గాల్సి వస్తున్నది. ఏదో ఒక శాఖ అని తేడా లేకుండా అన్ని శాఖల్లో అవినీతి వేళ్లానుకున్నది. ఇప్పటికి జిల్లాలోని ఓ మండల వ్యవ సాయ అధికారి బదిలీపై వచ్చి తన మార్కు అధికారాన్ని చూపిస్తున్నాడు. ఒక డీలర్ నుండి రెండు పంట లకు రూ. 10 వేలు ఇవ్వాలంటూ ఆర్డర్ పాస్ చేశారు. గతంలో వున్న అధికారి కొద్దిగా మం చిగా ఉండేది వీడైతే షాప్ కు వచ్చి మరీ హుకుం జారీ చేస్తున్నాడుంటూ సదరు చిన్న డీల్లరు వాపోతున్నారు. ఇక మొత్తంగా సదరు మండలంలో చిన్నా, పెద్ద ఫర్టిలైజర్ షాపులు 150 వరకు ఉంటాయి. అయితే ఆ సారూ ఆదాయం సంవత్సరానికి రూ. 15,00,000. ఆయన బాధ్యతలు తీసుకున్న నాటి నుండి సదరు అధికారి లంచాల సంపాదన జీతం కంటే నాలుగు, ఐదు రేట్లు ఎక్కువనే చెప్పాలి. సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోస పోయిన బాదితులకు వారికి డబ్బులు తిరిగి వచ్చేలా చేస్తున్న సైబర్ క్రైం పోలీసులు సహకరిస్తుంటే, సివిల్ పోలీసులు అందులో వాటా కోరుతుండటం గమనార్హం. వీళ్ళు కూడా లక్షల ఇంతా అంటూ పోలీస్ అధికారి మొదలుకొని, సిబ్బంది వరకు చేయి చాపుతున్నారంటూ ఇటీవల జోరుగా ప్రచారాలు సాగుతున్నాయి. ఇదిలా ఉంటే పోలీస్ శాఖలో పెరిగి పోయిన అవినీతిపై జిల్లా కలెక్టర్ స్పందించారంటే జిల్లాలో అవినీతి ఏ స్థాయిలో వుందో ఇట్టే అర్థమైపోతున్న ది. ఇలా చెప్పుకుంటూ పోతే ఏ శాఖలో ఎంత మంది ఎన్ని రకాలుగా సంపాదిస్తున్నారో ఆ దేవునికే తెలియాలి. ఏది ఏమైనా చట్టాలు కఠినంగా ఉంటే తప్ప లంచాలు తీసుకునే ఉద్యోగుల్లో భయం, భాద్యత రాదేమో. ఇలాంటి అవినీతి పరులను పట్టిస్తే ప్రభుత్వం ఏమైనా ఆర్థిక ప్రతిఫలం ఇస్తే కొంతలో కొంత అవినీతి తగ్గుతుందేమో. అవినీతి పరుల్లో కూడా భయం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

# ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- 19న పోలీస్ యువశక్తి ఉచిత శిక్షణ ఎంపిక ప్రక్రియ**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి ప్రతినిధినీలగిరి వార్త**



పెద్దపల్లి జిల్లాలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. రా ష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక పరీక్షలకు సిద్ధమవుతున్న పెద్దపల్లి జిల్లా యువతకు "పోలీస్ యువశక్తి" ఉచిత శిక్షణ ఎంపిక కార్యక్రమం పోస్టర్ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్న పెద్దపల్లి జిల్లా యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని సూచించా రు. అర్హులైన అభ్యర్థులకు నాణ్యమైన ఉచిత శిక్షణ అందించడం ద్వారా రాష్ట్ర పోలీస్ నియామకాల్లో జిల్లా నుంచి అధిక సంఖ్యలో అభ్యర్థులు విజయాలు సాధించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఉచిత శిక్షణ కోసం అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ఈ నెల 19 న ఉదయం 6 గంటలకు గోదావరిఖనిలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న ట్లు కలెక్టర్ తెలిపారు. ముం దుగా ఫిజికల్ టెస్ట్, అనంతరం రాత పరీక్ష నిర్వహించి అర్హులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొ న్నారు.పురుష అభ్యర్థులకు 1,600 మీటర్ల పరుగు, మహిళా అభ్యర్థులకు 800 మీటర్ల పరుగు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఉచిత కోచింగ్, స్టడీ మెటీరియల్, ఫిజికల్ ట్రైనింగ్ తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశం పెద్దపల్లి జిల్లా అభ్యర్థులకు మాత్రమే అందుబాటులో ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు 17లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.మరిన్ని వివరాలకు 8333044460, 9949725997, 8106807784, 9573688952 నంబర్లలో సంప్రదించాలని సూచిం




చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఓసీ ఫోర్ దుర్గా ప్రైవేట్ ఓబీ కంపెనీలో స్థానిక కార్మికులకు 'నో ఎంట్రీ'...?

**కొత్త టెండర్ పేరుతో పాత కార్మికులకు ఉద్వాసన...?**

**స్థానికులకు గేటు మూసి... ఇతర రాష్ట్రాల కార్మికులకు గ్రీన్ సిగ్నల్...?**

**హరినాథుడు చెబితేనే ఉద్యోగమా...?**

**ఓసీ ఫోర్ దుర్గా ప్రైవేట్ ఓబీ కంపెనీపై కార్మికుల మండిపాటు**

**నీలగిరి వార్త**

మణుగూరు పరిధిలోని ఓసీ ఫోర్ దుర్గా ప్రైవేట్ ఓబీ కంపెనీ యాజమాన్యంపై స్థానిక కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంపెనీలో హరినాథుడు అనే వ్యక్తికి మాత్రమే పూర్తి పెత్తనం కల్పిస్తూ, ఎన్నో సంవత్సరాలుగా పనిచే స్తున్న స్థానిక కార్మికులను గేటు బయటే నిలబెట్టడం అన్యాయమని వారు ఆరోపి స్తున్నారు. డ్యూటీ ఇవ్వాలని అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని, కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.హరినాథుడు చెబితేనే గేటు దాటే పరిస్థితి...?కంపెనీ ప్రాంగణంలోకి వెళ్లాలంటే హరినాథుడు అనుమతి ఇవ్వాల్సిందేనని, లేకపోతే సెక్యూరిటీ సిబ్బంది "డ్యూటీ లేదు" అంటూ వెనక్కి పంపుతున్నారని కార్మి కులు ఆరోపిస్తున్నారు. ఒక వ్యక్తి మాటే కంపెనీ విధానంగా మారిందని వారు విమర్శిస్తున్నారు.డ్యూటీ అడిగితే బెదిరిం పులా...?తమకు రావాల్సిన ఉపాధిని కోరితే యాజమాన్యం బెదిరింపులకు దిగుతోందని, ప్రశ్నించే కార్మికులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్ప డుతోందని కార్మికులు ఆరోపిస్తున్నారు. కార్మిక చట్టాలు, సహజ న్యాయం, మానవ హక్కులను పూరిదని స్థాని కులు గుర్తు చేస్తున్నారు. ఆ ఘటనతో పాటు ప్రస్తుతం చేస్తున్న ఆరోపణలపై సంబయి. కొత్త టర్ వచ్చిన తర్వాత "రీ-జాయినింగ్" పేరుతో తిరిగి విధుల్లోకి తీసుకోకుండన్న స్థానిక కార్మికులను తొలగించే ప్రయత్నం జరుగుతోందని వారు అంటున్నారు. స్థానికులకు ఉద్యోగాల్లో వివక్ష...? మణుగూరు ప్రాంతంలోని పరిశ్రమలు, ప్రాజెక్టుల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలనే ప్రభుత్వ నిబంధనలను యాజమాన్యం పట్టించుకోవడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. స్థానికులను విస్మరించి



ఇతర రాష్ట్రాల కార్మికులను అధిక సంఖ్యలో నియమించడం వల్ల నిరుద్యోగ యువత నష్టపోతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్కువ జీతాలకు ఇతర రాష్ట్రాల కార్మికులకే ప్రాధాన్యత...? తక్కువ వేతనాలకు పనిచేసే, హక్కుల గురించి ప్రశ్నించని ఇతర రాష్ట్రాల కార్మికులను నియమి ంచడం ద్వారా స్థానిక కార్మికులను క్రమంగా పక్కన పెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపణలు వినిపి స్తున్నాయి. దీంతో స్థానిక కుటుంబాలు ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని బాధితులు చెబుతున్నారు. సమగ్ర విచారణకు డిమాండ్ ఓసీ ఫోర్ దుర్గా ప్రైవేట్ ఓబీ కంపెనీలో కార్మికులు చేస్తున్న ఆరోపణలపై జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ, సింగరేణి యాజమాన్యం, సంబంధిత ప్రభుత్వ శాఖలు వెంటనే సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని స్థానిక కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంపై సమీక్ష సమావేశం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్లలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంపై శేరిలింగంపల్లి సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఎ), ముఖ్య నాయకులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే శేరిలింగంపల్లి ఇంచార్జ్ మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథులుగా పాల్గొని సర్ ప్రక్రియను అత్యంత బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా ప్రతి బి ఎల్ ఏ అప్రమత్తంగా పనిచేయాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ఒక్క అర్హులైన ఓటరు పేరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు , నవతా రెడ్డి, విజయ్ రెడ్డి, నరేందర్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ లో పనిచేస్తున్న వారిని గుర్తించి న్యాయం చేసింది

**మండలలో ని గ్రామాలలో సర్పంచులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందుకు తీసుకువెళ్తా**

**నవాబుపేట్ మండల సర్పంచుల అధ్యక్షులు. కొండల్ యాదవ్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నవాబుపేట్ మండలంనవాబుపేట మండల సర్పంచ్ ల అధ్యక్షుడు కొండల్ యాదవ్మాట్లాడుతూ నవాబుపేట్ మండలంలోని గ్రామాలలో సర్పంచులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి సమస్యను పరిష్కరించి ప్రభుత్వం ద్వారా తీర్చే విధంగా ముందుకు వెళ్తానని తెలిపారు నిన్న మొన్న వచ్చిన వారికి ప్రాధాన్యం ఇవ్వకుండా పార్టీ జెండా మోసిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసిందని తెలిపారు మండలంలో ఎన్ని పార్టీలు ఉన్నా కాంగ్రెస్ పార్టీకి సాటి లేదన్నారు. అదేవిధంగా అతి చిన్న వయసులో మండల గ్రామాల సర్పంచ్ లు నా మీద నమ్మకంతో నన్ను సర్పంచుల అధ్యక్షుడిగా నియమించినప్పటి నుండి గ్రామాల అభివృద్ధికి కృషి చేయడానికి దేనికైనా సిద్ధం అని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పిసిసి మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా మండల అధ్యక్షుడిగా సామ వెంకట్ రెడ్డికి ఆర్డర్ కాపీ ఇచ్చి న్యాయం చేశారని తెలిపారు మండల అధ్యక్షుడు మండలంలోని పలు గ్రామాలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి మండలాన్ని అభివృద్ధి పరిచే విధంగా కృషి చేసే విధంగా ముందుకు సాగుతాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండుసార్లు సర్పంచిగా పనిచేసే తిమ్మారెడ్డిపల్లి లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న సామ వెంకట్ రెడ్డికి పదవి రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఇద్దరం మండల అదే విధంగా గ్రామాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా అధిక నిధులను తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.



## క్రీడలు వికాసం తో యువతకు గుర్తింపు తెస్తాయి

**- రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి**

**- జిన్ గుర్తి లో శ్రీనివాస్ స్మారకార్థం హెల్మెట్ లో పంపిణీ చేసిన మహేందర్ రెడ్డి**

**తాండూరు, జూలై 15 :**

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలిని, రోడ్డు ప్రమాదాల మీద ప్రతీ ఒక్కరికీ అవగాహన పెంచుదామని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. తాండూరు మండలం జినుగుర్తి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడు శ్రీనివాస్ మెమోరియల్ వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ స్మారకార్థం హెల్మెట్ లను పంపిణీ చేశారు. అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక,మానసిక వికాసం కోసం ఎంతో తోడ్పడుతుందని అన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ రాణిస్తే యువతకు గుర్తింపు వస్తుందని వెల్లడించారు. దివంగత తమ సోదరుడు పట్నం రాజేందర్ రెడ్డి పేరు పైన ప్రతి ఏటా యువతకు క్రీడా పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. తాండూర్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రజలు అవకాశం కల్పించారని, అభివృద్ధికి తపించానని, ఎంతో అభివృద్ధి చేశామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిట్ల శివకుమార్, వడ్డెర మహిళా సంఘం అధ్యక్షురాలు వేముల భవాని, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్, టీపీసిసి ప్రచార కమిటీ సమన్వయకర్త కరణం పురుషోత్తమరావు, సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్, మాజీ ఎంపీపీ రామలింగారెడ్డి, వడ్డెర సంఘం నేత పి. రాములు, ఎమ్మార్పీఎస్ నాయకుడు నరసింహులు, సర్పంచులు పండరి, శరణయ్య, అల్లాపూర్ చెన్నప్ప, పరుశు రాం, మాజీ ఎంపీటీసీ శామప్ప, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి , రాములు, ఎత్తారి శ్రీనివాస్, రత్నమ్మ లు, శేఖర్, బందెప్ప, ఎల్లప్ప, వెంకట్ రెడ్డి, శ్రీధర్ గౌడ్ , గోవింద్ తదితరులు పాల్గొన్నారు.







## ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

**- గణేష్ ముదిరాజ్**

**మియాపూర్ నీలగిరి వార్త :**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందశీగా పాల్గొని తమ ఓటు నమోదు చేసుకోవాలని మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు. మియాపూర్ డివిజన్ మక్త మహబూబ్‌పేట్‌లో "సర్ హెల్ప్ సెంటర్ ను ప్రారంబించి ప్రజలకు మరింత చేరువగా ఉండే లక్ష్యంతో ఈ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ బూత్ లెవెల్ ఆఫీసర్ల ద్వారా ఓటర్ ఐడీకి సంబంధించిన సేవలు, పేరు నమోదు, సవరణలు, చిరునామా మార్పు, ఇతర ఎన్నికల సేవలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించబడుతుందనీ, అధికారులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్, జె.శ్రీను, దయానంద్, ముదిరాజ్,, రాము, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన తాండూరు ఎమ్మెల్యే

**తాండూరు, జూలై 15 :**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ని తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా తాండూర్ మున్సిపాల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న చిలుకవాగు ప్రాజెక్టుకు అదనంగా రూ.30 కోట్ల నిధుల మంజూరు కోసం ఆర్థిక శాఖ ఆమోదార్థం ప్రతిపాదనలు పంపిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత జీవోను త్వరలోనే విడుదల చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మంత్రి తో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే మంజూరైన ఆరు నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లకు సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే ప్రతిపాదనలకు ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే సబ్‌స్టేషన్ల పనులు ప్రారంభం కావడంతో పాటు చిలుకవాగు ప్రాజెక్టుకు సంబంధించిన అదనపు నిధులను కూడా విడుదల చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు...ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందుకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



## భూ రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి ప్రతినిధినీలగిరి వార్త**

జిల్లాలో చేపట్టిన భూ రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. బు ధవారం మండలంలోని నిమ్మనపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా బోధన, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమం అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, భూ రీ-సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తతో పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి సర్వే నంబర్‌ను వరుస క్రమంలో ఖచ్చితంగా నమోదు చేయాలని, రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి పరిశీలన నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా భూ రీ-సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నిట్టూరు గ్రామంలోని పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలుపై ఆరా తీశారు. ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు తప్పనిసరిగా అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు అన్ని సబ్జెక్టులపై మంచి అవగాహన కల్పించాలని, విద్యా ప్రణాళిక ప్రకారం సిలబస్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రీ-ప్రైమరీ తరగతుల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి చదవగలిగే స్థాయికి చేరుకునేలా కృషి చేయాలని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు బోధన అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లలో ఎల్లప్పుడూ నీటి సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఏడీ సోమేశ్వర్, జడ్పీహెచ్ ఎస్ ప్రధానోపాధ్యా యులు లక్ష్మయ్య, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యా యురాలు రాజమణి, తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రికల్ వర్కర్స్ సంఘ భవనానికి స్థలం కేటాయించాలని వినతి

**డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావును**

**కరీంనగర్ జూలై 15నీలగిరి వార్త**

కరీంనగర్ సెంట్రల్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావును కలిసి సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. పెరుగుతున్న అద్దె భారం కారణంగా సొంత భవనాన్ని నిర్మించుకునేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో కార్మిక సంఘాల కోసం 'కార్మిక భవన్' నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయింపుతో పాటు కార్మికుల ఈపీఎఫ్,ఈఎస్ఐ తదితర సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు దువ్వాసి రాజబాబు, ఉపాధ్యక్షుడు కయ్యం పాపయ్య, ప్రధాన కార్యదర్శి బషీర్ మహమ్మద్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## కొలనూరు రైల్వేస్టేషన్ ఆధునీ కరుణ... పలు రైళ్ల నిలుపుదలకు అనుమాస వినతి

**పెద్దపల్లి ప్రతినిధి, నీలగిరి వార్త**



పెద్దపల్లి జిల్లాలోని కొలనూర్ రైల్వే స్టేషన్ లో ఆదునీకరణతోపాటు ప్రయాణికులకు మరుగైన వసతి సదుపాయాలను కల్పించాలని కోరుతూ డివిజనల్ రైల్వే మెంబర్ అనుమాస శ్రీనివాస్ రైల్వే అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంజీవరావుని సికింద్రాబాద్ లోని సంచాల్ బావాన్ లో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కొలనూరు రైల్వేస్టేషన్ లో ప్రయాణికుల సదుపాయాల కొరకు ప్లాట్ ఫారాల పైన షెడ్స్ నిర్మించాలని, మంచినీటి వసతి లిఫ్ట్, కాజీపేట నుండి బల్లార్ష వెళుతున్న ప్యాసింజర్ ఎక్స్ప్రెస్ సికింద్రాబాద్ నుండి వెళ్తున్న కాగజ్నగర్ ఎక్స్ప్రెస్ తిరు6ఊ కొలనూరు రైల్వే స్టేషన్లో నిలుపుదల చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు పై విషయాలకు స్పందించి కొలనూర్ రైల్వే స్టేషన్లో సదుపాయాలు కొరకు కృషి చేస్తానని వారు పేర్కొన్నారని తెలిపారు. అలాగే పెద్దపెల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ దృష్టికి ఈ విషయాలు తీసుకెళ్లినట్లు అనుమాస శ్రీనివాస్ పేర్కొన్నారు. దీనిపై ఎంపీ కూడా స్పందించి రైల్వే స్టేషన్లో సదుపాయాలు, రైళ్లు నిలుపుదలకు కృషి చేస్తానని తెలిపారన్నారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకొని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలో పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ కొవ్వూరు నియోజకవర్గ జనసేన శ్రేణులు భక్తి ప్రపత్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇటీవల ముంబాయి లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పవన్ కళ్యాణ్ కుడి భుజానికి విజయవంతంగా శాస్త్ర చికిత్స జరిగిన నైపధ్యంలో ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ప్రజా సేవలో తిరిగి చురుగ్గా పాల్గొనాలని కొవ్వూరులోని గోష్పాదక్షేత్రం లో బుధవారం జనసేన పార్టీ రాజమండ్రి పార్లమెంట్ నిర్మాణ సాధకుల సమాచార కమిటీ సీనియర్ నాయకులు అచ్చుతా రాయుడు ఆధ్వర్యంలో పరమశివునికి గోదావరి జలాలతో 108 బిందువుల జల అభిషేకాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు వై. నరేంద్ర. పాల్గొన్నారు



# బేగ్ కుటుంబాని ఎంపీ పరామర్శ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు జెడ్ఏ బేగ్ తండ్రి, అబ్దుల్ రజాక్ బేగ్ ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి బుధవారం కొవ్వూరులోని బేగ్ నివాసానికి చేరుకుని అబ్దుల్ రజాక్ బేగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు.?ఈ కార్యక్రమంలో బీజేపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పీక్కి నాగేంద్ర, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిమి రాధ, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసపల్లి హారిక, తాడిమళ్ల వాణి నాయకులు పిల్లమర్రి మురళీకృష్ణ, బోడపాటి ముత్యాలరావు, సాయిరాజ్, రత్నసాయి, వీరాంజనేయులు, బాదరాల ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు



# శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపు

**మంత్రాలయం, జూలై 15 (నీలగిరి వార్త)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపును బుధవారం రోజున శ్రీ మఠం మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, జోషి ఆధ్వర్యంలో ప్రారంభించారు. 22 రోజులకు గాను మొత్తం 3,71,35259.రూ కాయిన్స్..10,97,300.రూ కరెన్సీ..3,60,37959.రూ.. బంగారు,23 గ్రాములు.. వెండి,1085గ్రాములు వచ్చినట్లు శ్రీ మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కెరమెరి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పీడీపై పరిపాలనా చర్యలు

## విధుల పట్ల నిర్లక్ష్యాన్ని సహించేది లేదు - ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు

**(నీలగిరి వార్త),ఆసిఫాబాద్,15, జూలై 2026**

ఆసిఫాబాద్ జిల్లాలోని కెరమెరి మండలం హట్టి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించడం, పాఠశాల విద్యా వాతావరణాన్ని కలుషితం చేసే విధంగా వ్యవహరించిన ఇద్దరు ఉపాధ్యాయులపై ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకంఅన్ని చర్యలు చేపడతామని తెలిపారు. ఏ పాఠశాలలోనైనా విద్యా వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించే వారిపై నిరంతర నిఘా ఉంచి, విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే ఉపాధ్యాయులపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన పరిపాలనా చర్యలు తీసుకుంటామని ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు స్పష్టం చేశారు.

# కొవ్వూరు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంప్రజా సమస్యలపై మీడియాదే కీలక పాత్ర - ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు: ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలోనూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలోనూ మీడియాది కీలక పాత్ర అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం మరియు ప్రజల మధ్య మీడియా ఒక బలమైన వారధిగా పనిచేస్తోందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచార మార్పిడికి మీడియా అత్యవసరమని, సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ప్రభుత్వం ఏవైనా పొరపాట్లు చేసినప్పుడు బాధ్యతాయుతమైన కథనాలతో వాటిని సరిదిద్దాల్సిన అవసరం మీడియాకు ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులు కేవలం వార్తా సేకరణకే పరిమితం కాకుండా, సమాజ మేధావులుగా బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. గౌరవాధ్యక్షుడు నల్లా నాయుడు బాబు పర్యవేక్షణలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గరగ వరప్రసాద్, ఉపాధ్యక్షులుగా శ్రీరంగం వి.వి. సత్యప్రసాద్, పుప్పాల సురేష్, కార్యదర్శిగా తోట అవినాష్, కోశాధికారిగా నందూరి వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా గొర్రెల ఎర్రన్న, సహాయ కార్యదర్శిగా కోటిచుక్కల సాయి, కార్యవర్గ సభ్యులుగా గుళ్లపల్లి రవికుమార్, ఎ. సూర్యప్రకాశ్, నందూరి దుర్గా ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు.

అనంతరం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో



డీఎస్పీ దేవకుమార్, ఆర్డీవో పి. ఆనందరావు, కూటమి నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమణి రామకృష్ణ, టి.వి. రామారావు, సూరపనేని చిన్ని, బూరుగుపల్లి వీర్రాఘవులు, పరిమి హరిచరణ్, భావన రత్నకుమారి, వైఎస్ఆర్సీపీ నాయకులు కంటమణి రమేష్ బాబు, చిట్టూరి అన్నవరంలతో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ వైర్ దొంగల ముఠా పట్టివేత

## - 312 కిలోల కాపర్ వైర్, ఆటో స్వాధీనం

## - 18 దొంగతనాలను అంగీకరించిన నిందితులు

**(నీలగిరి వార్త)**

వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల నుండి కాపర్ వైర్ దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాను ములుగు జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 312 కిలోల కాపర్ వైర్, దొంగతనానికి ఉపయోగించిన ఆటోతో పాటు కటింగ్ ప్లేయర్లు, పానాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఏటూరునాగారం పోలీసులు శనివారం రాత్రి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఐటీడీఏ ఆఫీసు ముందు అనుమానాస్పదంగా ఉన్న ఆటోను ఆపి తనిఖీ చేశారు. ఆటోలో ఉన్న నలుగురు వ్యక్తులు అస్పష్టంగా సమాధానాలు ఇవ్వడంతో అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది.

**18 కేసులు ఉన్నట్లు అంగీకారం**

విచారణలో నిందితులు తాము ములుగు జిల్లాలో 14, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 4 చొప్పున మొత్తం 18 ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారు. రాత్రి సమయాల్లో పొలాల్లోని వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లను ధ్వంసం చేసి వాటిలోని కాపర్ వైర్‌ను కత్తిరించి తీసుకెళ్తున్నామని తెలిపారు. దొంగిలించిన వైర్‌ను మణుగూరులోని స్క్రాప్ దుకాణాలకు విక్రయించి వచ్చిన డబ్బును నలుగురూ సమానంగా పంచుకునేవారని పోలీసుల విచారణలో వెల్లడించారు.

**నిందితుల వివరాలు**

అరెస్టు చేసిన వారిలో గణపురం సాయిప్రకాష్ ఏ హాని (20), ఆటో డ్రైవర్, ముత్యాలమ్మనగర్, షేక్ షంషీర్ (24), మేస్త్రీ, చేపల మార్కెట్ రోడ్, కూకట్ల అఖిల్ (21), కూలీ, న్యూ గ్యాస్ గోడౌన్ వీధి, నల్లగట్ట దయానాగర్ (20), కూలీ, ఇందిరానగర్ ఉన్నారు. వీరంతా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన వారుగా విచారణ లో వెళ్లడయింది.స్వాధీనం చేసుకున్నవి: 312 కిలోల కాపర్ వైర్, 1 ఆటో, కటింగ్ ప్లేయర్లు, పానాలు.కాపర్ వైర్ కొనుగోలు చేసిన స్క్రాప్ వ్యాపారులపైనా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ములుగు జిల్లా ఎస్పీ తెలిపారు. వ్యవసాయ పరికరాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# కోర్టు మంచి నీటి రిజర్వాయర్‌ను పరిశీలించిన కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ జూలై 15 (నీలగిరి వార్త)**

కరీంనగర్ నగర ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యమని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. బుధవారం కోర్టు మంచి నీటి రిజర్వాయర్‌ను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి సందర్శించి, ఏఈ కార్యాలయంపై నిర్మిస్తున్న రెండో అంతస్తు పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రిజర్వాయర్‌లోని సంపులు, మోటార్ పంపుల పనితీరును తనిఖీ చేసి, నగరానికి తాగునీటి సరఫరాపై వివరాలు తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, కలుపు మొక్కలను తొలగించడం, సిమెంట్ ఫ్లోరింగ్ పనులు



# డ్రగ్స్ మాదక ద్రవ్యాల వాడకంపై చట్టపరమైన శిక్షలు- సుఖీభవ ఆర్గనైజషన్ కరపత్రం ఆవిష్కరణ

**(నీలగిరి వార్త)**

డ్రగ్స్ మత్తు మాదక ద్రవ్యాలు సేవించి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని వాటి వలన చట్టంలో పడే శిక్షలు అనే అంశంపై సుఖీభవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు నాగరాజ్ రూపొందించిన కరపత్రాన్ని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నరసింహారావు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం స్ఫూర్తిగా యువత కలలు కనండి వాటికోసం శ్రమించండి అన్న మాటలు ఎప్పుడూ గుర్తుకు తెచ్చుకోవాలని, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై కూడా సఖి సెంటర్ ద్వారా న్యాయం పొందవచ్చని గుర్తు చేశారు. రాజ్యాంగం స్ఫూర్తిగా అన్ని అంశాలతో కూడిన కరపత్రాన్ని రూపకల్పన చేసిన బొక్కెనపల్లి నాగరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో లీగల్ టీం సభ్యులు మరియు రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ నాయకులు ఆర్లౌండర్ గంగాధర్, కాంగ్రెస్ సేవాదళ్ అందే మారుతి, నాయిని సురేష్ గౌడ్, చేనేత రాష్ట్ర సలహా మండలి చైర్మన్ జడల ప్రభాకర్, గురుకుల పేరెంట్స్ కమిటీ తరి స్వామి (ఆర్ట్స్), రేండ్ల శంకర్, రాజేశ్వర్ , లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి పై సీఐ కి ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర...

**జయశంకర్ భూపాలపల్లి.(నీలగిరి వార్త) జూలై 15:**

హైదరాబాద్ లో నిర్వహించిన ప్రెస్మీట్ కార్యక్రమంలో రాష్ట్రంలో రాబోయే సూపర్ ఎల్ నినో మరియు కరవు పరిస్థితులపై ప్రభుత్వం ఎలాంటి ఏర్పాట్లు చేస్తోందని ఒక జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు బహిరంగంగా సమాధానం ఇస్తూ..

ఈ కరవు సమస్య తీరాలంటే ప్రతిపక్ష నాయకులు కె. చంద్ర శేఖర్ రావు, తన్నీరు హరీష్ రావు , కెటీఆర్ కుటుంబ సభ్యులు మరియు రైతుల రక్తాన్ని తెలంగాణ పొలాల్లో చిందించడానికి కూడా నేను సిద్ధమే" అని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, ఈ ప్రతిపక్ష నాయకులు "తమ ఒంటికి బండరాయి కట్టుకుని కాళేశ్వరం ప్రాజెక్టులో దూకి చావాలి,అప్పుడే తెలంగాణకు వీరి నుండి శాశ్వతంగా విముక్తి లభిస్తుంది" అని అత్యంత ప్రత్యక్షంగా, బహిరంగంగా మీడియా సాక్షిగా ఒక్క ముఖ్యమంత్రి మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తూ, జయశంకర్ భూపాలపల్లి పోలీస్ స్టేషన్ వెళ్ళి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ ని బుధవారం స్వయంగా కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలంటూ ఫిర్యాదు చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వెంట ఎదీ+ఖూ అధ్యక్షుడు మిర్యాల రాజీరెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.






## ఇండస్ట్రియల్ ఏరియాలో ఇతర రాష్ట్రాల వ్యక్తులపై ప్రత్యేక తనిఖీలు

అంతర్రాష్ట్ర నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాం

ముదిగొండ సీఐ వడ్డేపల్లి మురళీ.

**ముదిగొండ, నీలగిరి వార్త, జూలై 15.**

ఖమ్మం జిల్లా పోలీసు కమిషనర్, రూరల్ సబ్ డివిజన్ ఏసీపీ ఆదేశాల మేరకు ముదిగొండ మండలంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో బుధవారం స్థానిక సీఐ వడ్డేపల్లి మురళీ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు, ఉద్యోగులు, అనుమానితుల వివరాలను సేకరించి వారి గుర్తింపు కార్డులను పరిశీలించారు. అంతర్రాష్ట్ర నేరస్థుల కదలికలపై నిఘా ఉంచడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడం, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలను నిరోధించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు. పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల పూర్తి వివరాలు నమోదు చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, ఏఎస్ఐ ఖాలిక్, హెడ్ కానిస్టేబుల్ మదార్ సాహెబ్, పోలీస్ కానిస్టేబుళ్లు శ్రీను, సాయిలు పాల్గొన్నారు.



## భద్రకాళి ఆలయంలో ఘనంగా ప్రారంభమైన శాకాంబరీ మహోత్సవాలు

అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన

వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ ప్రజల ఆరాధ్యదైవం, కాకతీయుల ఇలవేల్పు అయిన శ్రీ భద్రకాళి అమ్మవారి శాకాంబరీ మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 15 రోజుల పాటు నిర్వహించనున్న మహోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయానికి చేరుకున్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యకి దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు అయ్యగారు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మీడియాతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో వరంగల్ జిల్లా దశాబ్దాల కలలుగా ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలు సాకారమవుతున్నాయని పేర్కొన్నారు. మామునూరు విమానాశ్రయం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి కీలక ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని, వాటికి సంబంధించిన ప్రక్రియలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వరంగల్‌ను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో టెంపుల్ టూరిజం, స్పిరిచువల్ టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. కాకతీయుల కళా వైభవానికి ప్రతీకలైన చారిత్రక కట్టడాలు, ప్రాచీన దేవాలయాలు, యునెస్కో గుర్తింపు పొందిన వారసత్వ సంపదను ప్రపంచానికి మరింత చేరువ చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పర్యాటకుల రాక పెరగడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. భద్రకాళి దేవాలయం పరిసరాల్లో మాడవీధుల అభివృద్ధితో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులు చిత్తశుద్ధితో కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టితో వరంగల్ మహానగరం సమగ్ర అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. భద్రకాళి దేవాలయం, వేయి స్తంభాల ఆలయం, చిల్పూర్ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం వంటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను కేంద్ర ప్రభుత్వ పర్యాటక, ప్రసాద్ పథకాల పరిధిలోకి తీసుకువచ్చి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఈ దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక పర్యాటక రంగ విస్తరణ కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ భద్రకాళి శాఖంబరి నవరాత్రి ఉత్సములు

జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవములను ప్రారంభించిన.

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ దంపతులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గం॥ 04-30లకు నిత్యాహ్నికం పూర్తయిన పిమ్మట అమ్మవారికి ఉత్సవానుజ్ఞ ప్రార్ధన జరిపి అమ్మవారి నుండి అనుమతి వచ్చిన మేరకు ఉత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఉత్సవ పూర్వాంగవిధి అర్చకులు నిర్వహించారు. ఉదయం గం॥ 10-00లకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి-నీలిమ దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ఎంతో వైభవంగా ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన ఎం.ఎల్.ఏ శ్రీ రాజేందర్ రెడ్డికి ఆలయ ఈ.ఓ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం అర్చకులు సహస్ర కలశాభిషేక ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ సందర్భంగా గ్రహమఖం మూలమంత్ర హటరీమం, శాంతి హటరీమం నిర్వహించిన తదుపరి అమ్మవారికి దాదాపు 2 గంటల సేపు 1008 కలశాలతో అభిషేకం నిర్వహించారు. అభిషేకం జరుగు తున్నంతసేపు భక్తులు తన్మయత్వంతో ఒక దివ్యానుభూతిని పొందారు. భక్తులంతా సహస్ర కలశాభిషేక అనుభూతిని ఒకరితో మరియొకరు పంచుకున్నారు. అనంతరం అమ్మవారి షడ్బేరాలలో అమ్మవారి ఎదురుగా ఉన్న బేరాన్ని (మూర్తి) కాళీ మాతగా, మహామండపంలోని బేరాన్ని కామేశ్వరీమాతగా అలంకరించి పూజారాధనలు జరిపారు. రాత్రి గం॥ 08-30ని॥లకు నీరాజన మంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణతో ఈ రోజు కార్యక్రమాలు పూర్తయ్యాయి. బుధవారం సహస్ర కలశాభిషేకానికి బాసాని విశ్వప్రకాశ్-శోభ దంపతులు, డా॥ సాయివిక్షిత్-డా॥ నిహంతి, కావ్యత్, కంచనకుంట్ల సాంబశివరెడ్డి - వినోద దంపతులు కంచనకుంట్ల శ్రీధర్రెడ్డి- కీర్తి దంపతులు దాతలుగా వ్యవహరించారు. శాకంభరీ నవరాత్ర తిథిమండల దేవతాయాగ దాతలు కాకిరాల నరసింహారావు- ఇందిర దంపతులు, డా॥ సంతోష్ శ్రీకాంత్-డా॥ రిదిమ దంపతులు, కౌటిల్య, డా॥ పోతాని రాజేశ్వరప్రసాద్-డా॥ లలితా దేవి దంపతులు అంతేగాక అనేకమంది వ్యాపార ప్రముఖులు మరియు వివిధ రంగాల ప్రముఖులు, భక్తులు ఈ కార్యక్రమంలో వందలాదిగా పాల్గొన్నారు. అంతేగాక అనేకమంది వ్యాపార ప్రముఖులు వివిధ రంగాల ప్రముఖులు, భక్తులు ఈ కార్యక్రమంలో వందలాదిగా పాల్గొన్నారు.





## ఎల్నినో ప్రభావంపై రైతులకు అవగాహన

ప్రత్యామ్నాయ పంటల సాగుకు సూచనలు

**ముదిగొండ, నీలగిరి వార్త, జూలై 15.**

ముదిగొండ: మండల పరిధిలోని కమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఎల్నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన సాగు విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ మౌనిక మాట్లాడుతూ, ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి తక్కువ నీటితో సాగయ్యే మినుము, కంది, పెసర, ఇతర ఆరుతడి పంటలు, మిల్లెట్స్ సాగుపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా 100 శాతం సబ్సిడీతో ఫార్మ్ పాండ్లు (నీటి కుంటలు) ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. దీంతో వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు బోర్లు, బావుల్లో నీటి లభ్యత మెరుగుపడుతుందని వివరించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకుంటే దిగుబడులు కాపాడుకోవడంతో పాటు నష్టాలను కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజయ్య, ఉప సర్పంచ్, ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనరసింహ, ఫీల్డ్ అసిస్టెంట్ రామారావు, గ్రామ రైతులు పాల్గొన్నారు. రైతులు సందేహాలను నివృత్తి చేసుకుంటూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై ఆసక్తి వ్యక్తం చేశారు.



## సింగరేణి భరోసా యాత్ర లో పాల్గొన్న

రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా ఇంచార్జి

డాక్టర్ వన్నాల వెంకట రమణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సింగరేణి భరోసా యాత్ర రెండు రోజుల పర్యటనలో భాగంగా భూపాలపల్లి లో రాష్ట్ర అధికార ప్రతినిధి - జిల్లా ఇంచార్జి డాక్టర్ వన్నాల వెంకట రమణ భూపాలపల్లి కాంటెస్ట్ అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి తో పాటు కాకతీయ ఖని ఓపెన్-3 దగ్గర కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురపు కిషన్ రెడ్డిని సాయంత్రం 6 గంటల ప్రాంతంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ని ఆహ్వానం పలికిన అనంతరం వారితో పాటు భూపాలపల్లి లో బొగ్గు గని కార్మికుల సమావేశంలో పాల్గొని, బుధవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో అల్పాహారం విందులో పాల్గొని అనంతరం మంత్రి తాడిచెర్ల, రామగుండం మీదుగా హైదరాబాద్ పయనం అయ్యారు.



## వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన క్యాడర్ కు పెద్ద పీట

మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ సారయ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధి, వరంగల్ తూర్పు నియోజకవర్గం లో అలుపెరుగక, అహర్నిశలు కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య బుధవారం రోజున వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీలో నియమించడం జరిగిందని తెలిపారు, వారిలో వైస్ ప్రెసిడెంట్లు కురతోట సదానందం, జన్ను ఆదామ్, ప్రధాన కార్యదర్శులు గోరంట్ల రాజు, ప్రధాన కార్యదర్శి గా కొయ్యడ ఉమా- ప్రభాకర్, కార్యదర్శులుగా నియామకం పొందిన ధూపం సంపత్, దామెర సర్వేశం, గుళ్ళపల్లి హరికృష్ణ, పీసీ మెంబర్ గా నలిగింటి బొబ్బిలి లను మాజీ మంత్రి ఎమ్మెల్సీ శ్రీ బసవరాజ్ సారయ్య వారి స్వగృహంలో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా కొత్తగా డిసిసి కమిటీలో స్థానం పొందిన వారిని ఉద్దేశించి బస్వరాజు సారన్న మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే అన్ని సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరువ అయ్యేలా చూడాలని వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని
కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్ నల్గొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్ , శ్రీ బస్వరాజు శిరీష- శ్రీమాన్, జన్ను అరోహన్, తత్తరి లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బస్వరాజు కుమార స్వామి,యూత్ కాంగ్రెస్ తూర్పు అధ్యక్షుడు ఎం.డి.సలీం,సీనియర్ నాయకులు జన్ను రవి, కరాటే ప్రభాకర్, సోషల్ మీడియా వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి, ఐ. ఎన్. టీ. యూ. సీ.నాయకుడు బైరబోయిన చంద్రమౌళి, బొలుగుడ్డు శ్రీనివాస్, బత్తిని లింగయ్య, గిన్నారపు రాజు, వెల్దండి లక్ష్మణ్, బొలుగుడ్డు అనిల్ కుమార్ , తోట బాలరాజు తదితరులు



స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తెలిపారు.
పాల్గొన్నారని ఈసందర్భంగా సారన్నా

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన

వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

విమానాశ్రయ సాధనలో కీలక పురోగతి సాధించినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మీడియాతో మాట్లాడుతూ మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. విమానాశ్రయ నిర్మాణ ప్రక్రియ వేగవంతం కావడానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ముఖ్యమంత్రి స్వయంగా కలిసి టెండర్ ప్రక్రియను త్వరగా ప్రారంభించి, వచ్చే రెండేళ్లలో విమానాశ్రయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా 2028 జూన్ 2 నాటికి వరంగల్ విమానాశ్రయాన్ని పూర్తి చేసి ప్రారంభించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీ పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేసే ఈ ప్రాజెక్టు ద్వారా వరంగల్‌కు అంతర్జాతీయ ప్రమాణాల విమానాశ్రయం లభించనుందని చెప్పారు. విమానాశ్రయ నిర్మాణం అత్యున్నత ప్రమాణాలతో చేపట్టాలని, కాకతీయుల కళా వైభవం ప్రతిబింబించేలా టెర్మినల్ భవన నమూనా రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించినట్లు ఎంపీ వివరించారు. వరంగల్ చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే విధంగా ఎయిర్‌పోర్ట్ రూపకల్పన ఉండాలని అభిప్రాయ పడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్‌ను తెలంగాణ రెండో ప్రధాన నగరంగా, భవిష్యత్ అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి పనిచేస్తున్నారని




ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. రోడ్లు, పారిశ్రామిక రంగం, ఐటీ, విద్య, ఆరోగ్య రంగాలతో పాటు విమానాశ్రయ నిర్మాణం కూడా నగర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. విమానాశ్రయ నిర్మాణం కోసం భూములు అందించిన రైతులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన ఎంపీ, వారి సహకారంతోనే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు సాకారం అవుతోందని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక, వాణిజ్య, ఉపాధి అవకాశాలు పెరిగి స్థానిక యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని, వరంగల్ విమానాశ్రయ ప్రాజెక్టు అందుకు నిదర్శనమని ఎంపీ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విమానాశ్రయ పనులు త్వరలోనే ప్రారంభమై నిర్ణీత గడువులో పూర్తి అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కాకతీయ వర్సిటీ మైదానంలో ఎన్.సి.సి క్యాడెట్లకు ట్రాఫిక్ పాఠాలు

అవగాహన కల్పించిన హన్మకొండ ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

?సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా విద్యార్థులకు దిశానిర్దేశం.. హెల్మెట్, సీటు బెల్టు వాడకంపై ప్రత్యేక సూచనలు.?మద్యం సేవించి వాహనాలు నడిపితే ముప్పే.. మైనర్ల డ్రైవింగ్ వల్ల కలిగే అనర్థాలపై యువతకు హెచ్చరిక.?రహదారి భద్రతా నియమాలు పాటించడం అందరి బాధ్యత.. రోడ్డుపై క్రమశిక్షణతో మెలగాలని 10వ బెటాలియన్ సభ్యులకు పిలుపు.?ఉన్నతాధికారుల ఆదేశాలతో జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న కెప్టెన్లు సదానందన్, సతీష్, సుబేదార్ రాజేంద్రన్, ఇన్‌స్ట్రక్టర్ ఆజం అలీ.



# వరంగల్ హోల్‌సేల్ రిటైల్ కూరగాయల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో

గుమస్తా కుటుంబానికి ఆర్థిక చేయూత.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మండలంలోని తుమ్మలకుంట ప్రాంతానికి చెందిన ప్రగతి హైస్కూల్ నందు నిరుపేద కుటుంబానికి చెందిన ముగ్గురు విద్యార్థులకు వరంగల్ హోల్ సేల్, రిటైల్ కూరగాయల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో 20వేల విలువైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు ఉచితంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్ కమిటీ వ్యవస్థాపకుడు బిట్ల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు పేదరికం అడ్డుకాకూడదనే ఉద్దేశంతో తమ సంస్థ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ బాధ్యులు బేతి బలరాం, బండారి రమేష్, మంద రంజిత్, మేడారం శ్రీనివాస్, సర్వర్, గోపాల్, కోమటి రాజు, అభిలాష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# 24 ఏళ్ల కాంగ్రెస్ సేవకు గుర్తింపు

వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా మీర్జా ఇనాయత్ (అక్తర్) నియామకం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, దేవాదాయ, ధర్మదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ మురళీధరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గోపాల నవీన్ రాజ్ తదితర పార్టీ పెద్దలతో సంప్రదింపులు జరిపిన అనంతరం మీర్జా ఇనాయత్ (అక్తర్)ను వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ప్రకటించారు. పార్టీ మారకుండా 24 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న సీనియర్ నాయకుడు మీర్జా ఇనాయత్ (అక్తర్) సేవలను గుర్తిస్తూ పార్టీ ఈ కీలక బాధ్యతను అప్పగించింది. 2002లో డివిజన్ యూత్ నాయకుడిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన, 2007లో డివిజన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2011లో బ్లాక్ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి కృషి చేశారు. 2012 నుంచి 2026 వరకు వరుసగా 40వ డివిజన్ అధ్యక్షుడిగా కొనసాగుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించారు. 2021లో కార్పొరేటర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ టికెట్ పొందే అవకాశం కూడా ఆయనకు లభించింది. పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రజాసేవలోనూ ఆయన విశేషంగా పనిచేస్తూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారు. రాజకీయ రంగంతో పాటు క్రీడారంగంలోనూ మీర్జా ఇనాయత్ (అక్తర్) విశేష సేవలందిస్తున్నారు. క్లాసిక్ క్రికెట్ క్లబ్ వ్యవస్థాపక చైర్మన్‌గా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఈసీ సభ్యుడిగా, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయి రిఫరీగా కూడా ఆయనకు



ప్రత్యేక గుర్తింపు ఉంది. రాజకీయ, సామాజిక, క్రీడా రంగాల్లో అందించిన సేవలకు గుర్తింపుగానే వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్ష పదవిని ఆయనకు అప్పగించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మీర్జా ఇనాయత్ (అక్తర్)కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం మీర్జా ఇనాయత్ (అక్తర్) తన యొక్క నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# కొమ్మాల గ్రామం సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్ కాంగ్రెస్ లో చేరిక

కొమ్మాల గ్రామ అభివృద్ధికి సంపూర్ణ సహకారం ఉంటుంది.

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బుధవారం గీసుగోండ మండలం కొమ్మాల గ్రామ ఇండిపెండెంట్ సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్ వార్డు మెంబర్లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. అంతక ముందు కొమ్మల స్టేజి నుండి గ్రామపంచాయతీ వరకు కోలాటాలు, డప్పు చప్పుళ్ళతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... కొమ్మాల గ్రామ అభివృద్ధికి సంపూర్ణ సహకారం ఉంటుంది అని, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేద్దాం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కి అండగా ఉంటే గ్రామం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వాగ్దానాలు నెరవేరుస్తున్నాం అని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఇది మీ ప్రభుత్వం, మన ప్రజా ప్రభుత్వం అని..నేను ఎమ్మెల్యే అయ్యాక నిత్యం ప్రజల మధ్యన ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని అన్నారు. పార్టీలకు అతీతంగా సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబ ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో శంకుస్థాపనలకే పరిమిత మయ్యారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి పరకాల ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేస్తున్నామని, అలాగే వడ్డీ లేని



రుణాలు, స్త్రీ నిధి ఋణాలు ఇస్తున్నామన్నారు. స్వయం పరిపాలన, నీళ్లు, నిధులు, నియామకాలు కావాలని ప్రత్యేక ఉద్యమం ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని స్వయం పాలనా పోయి బీఆర్ఎస్ కుటుంబ పాలన వచ్చిందన్నారు. ఉచిత బస్ ప్రయాణం వల్ల ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, డైట్ చార్జీల పెంపు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం ఇస్తున్నామన్నారు.

# పోలీస్ కంట్రోల్ రూం, కమాండ్ కంట్రోల్ ను పరిశీలించిన

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బుధవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని పోలీస్ కంట్రోల్ రూం, కమాండ్ కంట్రోల్ రూంను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూం సిబ్బంది పనితీరు, అత్యవసర కాల్స్ స్వీకరణ విధానం, సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, నగరంలోని వివిధ ప్రాంతాలపై నిఘా, సాంకేతిక వ్యవస్థల పనితీరును కమిషనర్ సమీక్షించారు. ప్రజలకు అత్యవసర సేవలు మరింత వేగవంతంగా అందేలా కంట్రోల్ రూం సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా కమాండ్ కంట్రోల్ రూంలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి నేరాల నియంత్రణ, ట్రాఫిక్ పర్యవేక్షణ, శాంతిభద్రతల నిర్వహణలో మరింత సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ వెంట అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, శ్రీనివాస్, ఏసీపీ జితేందర్ రెడ్డి, ఆర్. ఐ సతీష్, క్లూస్ ఇన్స్ స్పెక్టర్ రాజ్ కుమార్, ఎస్. ఐ రోహిత్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ వున్నారు.





# ఎల్-నినో ప్రభావంపై రైతులకు అవగాహన

ప్రత్యామ్నాయ పంటల సాగుకు సూచనలు

**ముదిగొండ, నీలగిరి వార్త, జూలై 15.**

ముదిగొండ మండలంలోని బాణాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అత్యవసర (కాంటింజెన్సీ) ప్రణాళికలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ షేక్ నాగుల్ మీరా ఎల్-నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను వివరించి, రైతులు వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి ఆరుతడి పంటలైన మినుము, కంది, పెసర, అపరాలు, మిల్లెట్స్ సాగు చేయాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద 100 శాతం సబ్సిడీతో ఫార్మ్ పాండ్స్ (నీటి కుంటలు) ఏర్పాటు చేసుకోవాలని రైతులకు వివరించారు. ఐదు ఎకరాల లోపు భూమి కలిగి, ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. నీటి కుంటల నిర్మాణం వల్ల వర్షపు నీరు నిల్వై బోర్లు రీఛార్జ్ కావడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి బావుల్లో నీటి లభ్యత మెరుగుపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బాణాపురం సర్పంచ్ తేజావత్ సంధ్య నాయక్, రైతులు కోలేటి బాబు, కనపర్తి పూర్ణచంద్రరావు, కనపర్తి బ్రహ్మం, యర్రా ఉపేందర్ రావు, వి. రాము, ఇస్మాయిల్, గుండు మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



# SIR కార్యక్రమంలో భాగంగా 32వ డివిజన్‌లో బూత్‌ల వారీగా వివరాలను పరిశీలించిన

**మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

SIR కార్యక్రమంలో భాగంగా బుధవారం 32వ డివిజన్ పరిధిలోని 114, 190, 191, 192 బూత్‌లలో గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ సంబంధిత దీూాలు మరియు దీ=ూ పార్టీ దీూాలతో కలిసి బూత్‌ల వారీగా క్రింది వివరాలను అడిగి తెలుసుకున్నారు.

1)ఇప్పటివరకు సమర్పించిన ఫారమ్-1ల సంఖ్య
2)చనిపోయిన వారి సంఖ్య
3)డబుల్ ఓట్ల సంఖ్య( నియోజకవర్గస్థాయి పార్లమెంటు స్థాయి, తెలంగాణ రాష్ట్రంలో,)
4)ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించిన వారి సంఖ్య
5)ఇంకా ఫారమ్-1 సమర్పించని వారి సంఖ్య
6)ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన వివరాలు
7)2002లో ఓటు హక్కు లేని వారి వివరాలు
8)నూతన ఓటర్ల వివరాలు

ఈ సందర్భంగా ప్రతి బూత్‌కు సంబంధించిన సమాచారాన్ని దీూాలు, దీూాల ద్వారా తెలుసుకొని సమీక్షించిన శ్రీ నన్నపునేని నరేందర్ గారు, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ మాజీ అధ్యక్షులు పొగాకు సందీప్, మాజీ డైరెక్టర్ మోడం ప్రవీణ్, దీ=ూ పార్టీ నాయకులు పరదేశి రాజేష్, దోనికల ప్రవీణ్, ఎం.డి. దస్తగిరి, జగన్, శ్యామ్, సువర్ణ, గోక సతీష్, అవినాష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మేర యువ భారత్ లో యువ వాలంటీర్ నియామకాలకు దరఖాస్తు ఆహ్వానం



భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మరియు క్రీడాల మంత్రిత్వ శాఖ ఆధ్వ ర్యంలో (మై భారత్), మేరా యువ భారత్ నిజామాబాద్ జిల్లాలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసం మరియు గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాల నిర్మాణం కోసం యువ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తు ఆహ్వానించడం అయినది. ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల మేరా యువ భారత్ అధికారి బి. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంచడం, నైపుణ్యాలను మెరుగుపరచడం మరియు ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లడం ప్రతి గ్రామంలో యువజన సంఘాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించడం, యువతకు సామాజిక సేవ వైపు తీసుకు వెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.

**అర్హత వయసు 18 నుంచి 29 సంవత్సరాల మధ్య ఉండాలి.**

విద్య అర్హత కనీసం పదో తరగతి ఉత్తీర్ణత నిజామాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలి సామాజిక సేవ పట్ల ఆసక్తి ఉండాలి. దరఖాస్తు విధానం ఆసక్తిగల అభ్యర్థులు మై భారత్ అధికారిక పోర్టల్ https://mybharat.gov.in/ pages/ny_corps_gjt కు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకొని ఆన్లైన్ దరఖాస్తును సమర్పించాలని ఇందులో ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. చివరి తేదీ ఈ నెల 20 -07-2026 ఎంపికైన అభ్యర్థులకు గౌరవ వేతనం 5000 రూపాయలు , రెండు సంవత్సరాల కాలం పాటు, ప్రతి మండలానికి ఇద్దరు యువ వాలెంటర్ లు అవసరం ఎంపిక విధానం ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. శిక్షణ మరియు సర్టిఫికెట్ అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు మేరా యువభారత్ నిజామాబాద్ కార్యాలయం ఫోన్ నెంబర్ 7780338076

# ఎన్యూమరేషన్ ఫారంల సమర్పణకు సమీపించిన గడువు

**త్వరితగతిన ఫారంలను బీ.ఎల్.ఓలకు అందజేయాలి కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నీలగిరి వార్త.:**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంల సమర్పణకు గడువు ముగియనున్న నేపథ్యంలో ఓటర్లు త్వరితగతిన తమ ఫారంను బీ.ఎల్.ఓలకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. వివరాలను డిజిటలైజ్ చేసమర్పించవచ్చని అన్నారు. అలాంటి వారి పేరు కూడఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు ధృవీకరణ పత్రాలలో ఏదైనా ఒక దానినిని ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలోదించేలా చొరవ చూపాలన్నారు. ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలు కూడా క్షేత్రస్థాయిలో ఉంటూ, ఎన్యూమరేషన్ ఫారంల సేకరణ, వాటి డిజిటలైజేషన్ ప్రక్రియలు వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అందుబాటులో లేని, చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్ళిన, రెండు చోట్ల ఓటు కలిగిన ఓటర్ల పేర్లను గుర్తిస్తూ పక్కాగా జాబితాను రూపొందించి, వాటిపై బీ.ఎల్.ఏల సంతకాలు తీసుకోవాలన్నారు.

# బద్దిపెల్లి గ్రామ వాసికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**నీలగిరి వార్త.**

కరీంనగర్ నియోజకవర్గంలోని బద్దిపెల్లి గ్రామానికి చెందిన బీమారి తిరుపతికి స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 22,500 మంజూరైంది. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక సర్పంచ్ తాండ్ర శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆర్. రాజిరెడ్డి, ఆర్. మనోజ్, ఆర్. శ్రీధర్, ఆర్. అశోక్, కె. నాగరాజు, ఆర్. సత్తయ్య, యు. శెంకర్, కె. రాజు, ఆర్. సతీష్, ఆర్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గట్టుబూత్కర్ లో మంచి నీటి బావి కొరకు భూమి విరాళం

**నీలగిరి వార్త.**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గట్టుబూత్కుర్ గ్రామంలో నూతన మంచినీళ్ల బావి కోసం భూమిని విరాళం చేసినట్లు సర్పంచ్ మల్కాపురం రాజేశ్వరి రాజేశం గౌడ్ బుధవారం తెలిపారు. గట్టు బూత్కూర్ గ్రామానికి చెందిన కంకణాల మల్లారెడ్డి ం/ వేమారెడ్డి, రాఘవరెడ్డి, కృష్ణారెడ్డి, రాంరెడ్డి గార్లు గ్రామంలో మంచినీటి కొరత తీర్చేందుకు వారి యొక్క రెండు గుంటల నర భూమిని సర్పంచ్ మల్కాపురం రాజేశ్వరి-రాజేశం గౌడ్, ఉపసర్పంచ్ గుండ కనుకయ్య, వార్డు మెంబర్లు మరియు కుల పెద్దమనుషులు, గ్రామ ప్రజల సమక్షంలో గ్రామపంచాయతీకి విరాళంగా అందజేసినట్లు తెలిపారు. దీని పనులు త్వరలో ప్రారంభించి ఊరిలో నీటి సమస్య కొరత లేకుండా చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు.



# విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి:

**ఆల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి:**

**నీలగిరి వార్త.**

రామడుగు మండలం గోపాలరావు పేట అల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులకు నమూనా ఎన్నికలు బుధవారం నిర్వహించారు. విద్యార్థులకు చదువుతోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులను సరస్ లక్ష తేజస్ ధ్రువ నాలుగు హౌస్ లుగా విభజించి కెప్టెన్ మరియు వైస్ కెప్టెన్ పదవులకు ఎన్నికలు నిర్వహించారు. పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# దాతల సహకారంతో అన్నార్తుల ఆకలి తీరుస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1922 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున టీటీడీ ధర్మశాల రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద ఉన్న అన్నార్తులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగాలి పుట్టినరోజు సందర్భంగా ఎర్ర శ్రీనివాస్ మంజుల దంపతులు కుమారుని పుట్టినరోజు సందర్భంగా నీలగిరి వార్త వేములవాడ రిపోర్టర్ చిలుక దేవదాస్ కావ్య దంపతులు అలాగే హైదరాబాద్ వాస్తవ్యులు అక్కుల సుశీల పుట్టినరోజు సందర్భంగా వీరి కుమారులు రవికుమార్ రామ్ కుమార్ శ్రీనివాస్ కుమార్ కూతుళ్లు సుభాషిని సునందిని సుహాసిని కోడళ్ళు భూలక్ష్మి విజయలక్ష్మి రమాదేవి కుందన్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర దంపతులు శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని, పుట్టిన, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ పొలాస రాజేందర్ ముంజ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.









# గాంధారి పోలీసుల దాడి జూదం ఆడుతున్న 11 మంది పట్టివేత

**రూ.6,160 నగదు, 6 మొబైల్ ఫోన్లు, 7 మోటార్‌సైకిళ్లు స్వాధీనం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలోని డంప్ యార్డ్ వద్ద జూదం ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు గాంధారి ఎస్ఐ మహేందర్ తమ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న 11 మందిని పట్టుకొని, వారి వద్ద నుండి రూ.6,160 నగదు, 6 మొబైల్ ఫోన్లు, 7 మోటార్‌సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, “జూదానికి అలవాటు పడితే వ్యక్తిగతంగా, కుటుంబపరంగా ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. క్షణిక లాభాల కోసం జీవితాన్ని పణంగా పెట్టవద్దు. యువత జూదానికి దూరంగా ఉండి కష్టపడి చదివి, పనిచేసి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి. చట్టవిరుద్ధంగా జూదం నిర్వహించినా, ఆడినా కఠిన చర్యలు తప్పవు” అని హెచ్చరించారు. అలాగే, జిల్లాలో ఎక్కడైనా జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



# కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**నీలగిరి వార్త.**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, ఘట్కేసర్ సర్కిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బుధవారం ఎన్నికైంది. అధ్యక్షులుగా బొంత సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా బోదాస్ రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేడబోయిన సంజీవ ట్రెజరర్ గా వరికుప్పల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రంజిత్ రెడ్డి, పల్లపు రమేష్, శివరాత్రి సురేష్ ఎన్నుకయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ వ్యాపార కోణంలో కాకుండా సర్కిల్ అభివృద్ధి కోసం ప్రతి ఒక్క కాంట్రాక్టర్ కృషి చేయాలని అన్నారు.

## లక్క పురుగుల వల్ల గోదాముల వద్ద మూడు గ్రామస్తుల ప్రజల ధర్నా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మోషంపూర్ ,ఉప్పల్ వాయి, గ్రామ శివారులోని గోదాముల వద్ద మూడు గ్రామస్థుల ప్రజలు ధర్నా నిర్వహించారు.
కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మోషంపూర్, ఉప్పల్ వాయి, పోసానిపేట గ్రామాల్లోని ప్రతి ఇండల్లోకి ఇళ్లలోకి గోదాముల్లో నిల్వ ఉంచిన ధాన్యానికి పట్టిన లక్క పురుగులు మూడు గ్రామాల ఇండ్లల్లోకి వచ్చి తినే తిండిలో, త్రాగే నీటిలో లక్క పురుగులు పడుతున్నాయని , వాటి వలన చిన్నపిల్లలు అనారోగ్యానికి గురి కావడం జరుగుతుందని, పిల్లల చెవులల్లకు లక్క పురుగులు వెళ్తున్నాయని అనారోగ్యం పాలవుతున్నారని, లక్క పురుగులు సమస్యను గోదాం యజమాన్యం అధికారులు పట్టించుకోని వెంటనే లక్క పురుగుల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. లేకపోతే గోదాముల ముందు మూడు గ్రామాల ప్రజలు ఇంటికొకరు చొప్పున వచ్చి గోదాం లోపల వంట వార్పు చేసే ప్రసక్తి వస్తుందని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సిన అవసరం ఏర్పడుతుందని అన్నారు. అధికారులకు జిల్లా కలెక్టర్ కి లక్క పురుగుల సమస్య తీర్చాలని వినతి పత్రం ఇచ్చిన కూడా ఇప్పటివరకు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఐఐఐటికీ ఎంపికైన విద్యార్థినికి ఆర్థిక సహాయం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన వడ్ల నక్షత్ర బాసర ఐఐఐటి ఎంపికైంది, తమ ఆర్థిక పరిస్థితి బాగాలేదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు విన్నవించుకోగా ఆయన రెడ్ క్రాస్ సొసైటీ నుండి రూ.5,000 వేల రూపాయల ఆర్థిక సాయం విద్యార్థిని నక్షత్రకు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఎన్ వై గిరి, రెడ్ క్రాస్ సొసైటీ సొసైటీ ప్రతినిధులు ఎం.రాజన్న , అంకన్నగారి నాగరాజ్ గౌడ్ పాల్గొన్నారు.



## మేర యువ భారత్ లో యువ వాలంటీర్ నియామకాలకు దరఖాస్తు ఆహ్వానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మరియు క్రీడాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో (మై భారత్), మేరా యువ భారత్ కామారెడ్డి జిల్లాలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసం మరియు గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాల నిర్మాణం కోసం యువ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తు ఆహ్వానించడం అయినది. ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల మేరా యువ భారత్ అధికారి బి. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంచడం, నైపుణ్యాలను మెరుగుపరచడం మరియు ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లడం ప్రతి గ్రామంలో యువజన సంఘాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించడం, యువతకు సామాజిక సేవ వైపు తీసుకు వెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.అర్హత వయసు 18 నుంచి 29 సంవత్సరాల మధ్య ఉండాలి.విద్య అర్హత కనీసం పదో తరగతి ఉత్తీర్ణత కామారెడ్డి జిల్లాకు చెందిన వారై ఉండాలి సామాజిక సేవ పట్ల ఆసక్తి ఉండాలి.దరఖాస్తు విధానం ఆసక్తిగల అభ్యర్థులు మై భారత్ అధికారిక పోర్టల్ https://mybharat.gov.in/pages/ny_co rజూంబిస్త్రయ్ కు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకొని ఆన్లైన్ దరఖాస్తును సమర్పించాలని ఇందులో ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. చివరి తేదీ ఈ నెల 20-07-2026 ఎంపికైన అభ్యర్థులకు గౌరవ వేతనం 5000 రూపాయలు , రెండు సంవత్సరాల కాలం పాటు, ప్రతి మండలానికి ఇద్దరు యువ వాలంటీర్ లు అవసరం.ఎంపిక విధానం ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. శిక్షణ మరియు సర్టిఫికెట్ అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు మేరా యువభారత్ నిజామాబాద్ కార్యాలయం ఫోన్ నెంబర్ 7780338076 కు సంప్రదించగలరు.



## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష

### ప్రభుత్వ పథకాలను లక్ష్యాలకు అనుగుణంగా సకాలంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.
సమీక్షలో చర్చించిన ప్రధాన అంశాలు.
1. సమగ్ర ఇంటింటి సర్వే
గ్రామీణ మండలాల్లో సర్వే ప్రక్రియ ఆశించిన మేరకు కొనసాగుతుందని, పట్టణ ప్రాంతాలలో ప్రతి అను వేగవంతం చేయాలని సూచించారు.
కామారెడ్డి మున్సిపాలిటీలో సర్వేను వేగవంతం చేసి ఎన్యుమరేషన్ ఫారంలను త్వరగా డిజిటలైజేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 1200 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో రేషనలైజేషన్ చేపట్టి కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ సిఫారసులను 20వ తేదీ లోపు కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలని ఈఆర్ఓలు, ఏఆర్ఓలకు ఆదేశించారు.
2. భూ భారతి
భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కి వచ్చే భూ సమస్యలను వెలువెంటనే పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు.
3. తహసీల్దార్ మరియు ఎస్ఆర్ఓ కార్యాలయాలు
తహసీల్దార్ మరియు ఎస్ఆర్ఓ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన భూములను గుర్తించి, కేటాయింపును త్వరగా పూర్తి చేయాలని సూచించారు.
4. షాదీ ముబారక్ ఒ కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను పరిశీలించి, లబ్ధిదారులకు నిధులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
5.సింగూర్ కాంటింజెన్సీ తాగునీటి పనులు సింగూర్ ప్రాజెక్టుపై ఆధారపడ్డ 14 మండలాలు, రెండు మున్సిపాలిటీలలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున నీటి పరిరక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఎంపీడీవోలు, పీడీ డీఆర్‌డీవో మరియు సంబంధిత అధికారులు నీటి సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను వెంటనే ప్రారంభించి పనులను గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు.
6.ఇందిరమ్మ ఇళ్ల పథకం
గుడిసెల గ్రౌండింగ్‌ను వేగవంతం చేయాలి. గృహ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి









లబ్ధిదారులకు అందజేయాలి. డెమో ఆథెంటికేషన్ వంటి సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఉపాధి హామీ పథకం ద్వారా గరిష్టంగా వ్యక్తి పనిదినాలు కల్పించాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.
జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వ ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా లో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వన మహోత్సవంపై అటవీశాఖ, వివిధ శాఖల అధికారులతో సమీక్ష వర్షాలు కురిసిన తరువాతే మొక్కలు నాటేందుకు సిద్ధంగా పెట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో వివిధ శాఖల ఆద్వర్యంలో మొక్కలు నాటే లక్ష్యంపై జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, పలు శాఖలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వివిధ పథకాల కింద గతంలో నాటిన మొక్కలు ఎండిపోయిన, పెరగకపోయిన వాటిని అటవీశాఖ అధికారులు పరిశీలించాలని సూచించారు. వర్షాలు కురిసిన తరువాతే ఏర్పాట్లు చేసి.. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు.నీటి పారుదల శాఖ స్థలాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అటవీ ప్రాంతాలు, మున్సిపల్ డంపింగ్ యార్డులు, ఫారెస్ట్ అర్బన్ పార్క్, ఎక్సైజ్ శాఖ, నూతన రహదారుల వెంట మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వి సిద్ధంగా ఉంచాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో నర్సరీలు ఉండాలని స్పష్టం చేశారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన మొక్కల లక్ష్యం మొత్తం 8,65,200 గా లక్ష్యాన్ని నిర్ణయించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, జిల్లా ఎక్సైజ్ అధికారి హిమశ్రీ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## త్వరలోనే కుల సంఘాల భవన నిర్మాణ పనులు ప్రారంభం

### స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మూడో బ్రిడ్జి నిర్మాణ పనులను, సర్వీస్ రోడ్డు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను పరిశీలించిన విప్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంజూరైన బీసీ భవన్,అంబేద్కర్ భవన్ క్రిస్టియన్ భవన్, ఎస్టీ భవన్,నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.బుధవారం వేములవాడ పట్టణంలో ఆయా భవనాల నిర్మాణానికి స్థలాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు నాలుగు భవనాలకు ఒక్కో భవనానికి 1 కోటి 30 లక్షలు మంజూరు కేటాయించగ టెండర్లు కూడా పూర్తి కావడం జరిగింది.. భవన నిర్మాణాలకు స్థలాన్ని కేటాయించడానికి అవసరమైన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు విప్ సూచించారు.. సమాజంలోని అన్ని వర్గాలకు ఉపయోగపడేలా నాణ్యమైన సౌకర్యాలతో ఈ భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు అనంతరం ఫుట్ ఓవర్ బ్రిడ్జి ,తిప్పాపూర్‌లో నిర్మాణంలో ఉన్న మూడో బ్రిడ్జి పనులను విప్ పరిశీలించారు. ప్రస్తుతం పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. బ్రిడ్జి అందుబాటులోకి వస్తే పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని చెప్పారు.అదేవిధంగా తిప్పాపూర్ రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు సులభంగా చేరుకునేందుకు సర్వీస్ రోడ్డు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు..వేములవాడ పట్టణ అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి అభివృద్ధి పనిని స్వయంగా పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.







## కేసుల దర్యాప్తు వేగవంతం చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే. ప్రతి కేసులో దర్యాప్తును వేగవంతం చేసి, శాస్త్రీయ ఆధారాలతో నాణ్యమైన విచారణ చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా ప్రతి అధికారి కృషి చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశించారు.మంగళవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో సిరిసిల్ల సబ్‌డివిజన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, నిందితుల అరెస్టులు, నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, శాంతిభద్రతల నిర్వహణ, పోలీసు సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి కేసులో శాస్త్రీయ,సాంకేతిక ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాలు, డిజిటల్ ఎవిడెన్స్‌ను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. నాణ్యమైన దర్యాప్తు ద్వారానే కోర్టుల్లో నిందితులకు శిక్షలు పడతాయని, బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి, చట్టపరిధిలో బాధితులకు సత్వర న్యాయం అందించాలని అధికారులను ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో అనుమానితులు, పాత నేరస్తులు, రౌడీషీటర్లను మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా తప్పనిసరిగా తనిఖీ చేసి నేరాల నియంత్రణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను వినియోగిస్తూ నేరాలను వేగంగా ఛేదించి బాధితులకు సత్వర న్యాయం అందించాలన్నారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలు అయిన గంజాయి,





గుడుంబా, పేకాట,పిడిఎస్ రైస్,అక్రమ ఇసుక రవాణా వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచి దాడులు నిర్వహించి వాటికి అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సీఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, మొగిలి, మధుకర్, ఆర్ఐ సురేష్, ఎస్ఐలు

# వేములవాడ రాజన్న ఆలయంలో ఘనంగా ముగిసిన సీతా (SITA) మూడు రోజుల శిక్షణ కార్యక్రమం

### హిందూ ఆలయ సంస్కృతి, శైవాగమం, దేవాలయ పరిపాలనపై సమగ్ర అవగాహన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం భీమేశ్వర సదన్‌లో తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ (SITA) నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ఘనంగా ముగిసింది. జూలై 13 నుండి 15 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు. సుమారు 100 మందికి పైగా ఉద్యోగులు ఈ శిక్షణలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో హిందూ ఆలయాల విశిష్టత, ఆలయ సంస్కృతి, శైవాగమ సంప్రదాయాలు, దేవాలయాల సామాజిక బాధ్యతలు, పూజా విధానాలు, దేవాలయ పరిపాలన, ఆలయ శిల్పకళ, గో సంరక్షణ, సామాజిక ఆడిట్ వంటి అనేక అంశాలపై నిపుణులు సమగ్రంగా అవగాహన కల్పించారు. హిందూ దేవాలయాలు కేవలం పూజలు నిర్వహించే ప్రదేశాలు మాత్రమే కాకుండా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతకు నిలయాలుగా నిలుస్తున్నాయని వక్తలు వివరించారు. వేదాలు, ఆగమ శాస్త్రాల ప్రకారం దేవాలయ నిర్మాణం నుంచి నిత్య పూజలు, ఉత్సవాల నిర్వహణ వరకు ప్రతి అంశానికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందన్నారు. ఆలయాలు సమాజంలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు ధర్మ పరిరక్షణకు కేంద్ర బిందువులుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. శైవాగమ శాస్త్రాలు ఆలయాలలో నిర్వహించే నిత్యారాధనలు, అభిషేకాలు, ఉత్సవాలు, ప్రతిష్ఠా విధానాలు మరియు భక్తులకు అందించే ఆధ్యాత్మిక సేవలకు మార్గదర్శకాలుగా ఉంటాయని వివరించారు. దేవాలయ పరిపాలనలో పారదర్శకత, భక్తులకు మెరుగైన సేవలందించడం, సామాజిక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై కూడా ఉద్యోగులకు శిక్షణ అందించారు. మూడవ రోజు నిర్వహించిన కార్యక్రమంలో "దేవాలయాలలో సామాజిక ఆడిట్" అంశంపై డా. సి. విజయ రాఘవాచార్యులు, శ్రీ ఎం.వి. రామారావు ప్రసంగించగా, "గో సంరక్షణ -- ఇతిహాసాలలో గోవు ప్రాధాన్యత" అంశంపై బిఎస్ఎస్. శర్మ (భద్రాచలం) ఉపన్యాసం చేశారు. భారతీయ సంస్కృతిలో గోవుకు ఉన్న విశిష్ట స్థానం, గో సంరక్షణ యొక్క ఆధ్యాత్మిక, సామాజిక ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులకు శిక్షణా ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్. రమాదేవి మాట్లాడుతూ, ఆలయ సంస్కృతి, ఆగమ శాస్త్రాలు, సంప్రదాయాలు మరియు దేవాలయ పరిపాలనపై ఉద్యోగులకు సమగ్ర అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. భక్తులకు మరింత మెరుగైన సేవలను అందించడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. హిందూ దేవాలయాలు మన సంస్కృతికి మూలస్తంభాలని, వాటి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు ఆలయ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలు మరియు పరిపాలనా నైపుణ్యాలపై విలువైన అవగాహనను పొందారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్ (ఏసీ) సుప్రియ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (డీఈవో) శ్రీ నవీన్ కుమార్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) శ్రీ రాజేష్ ఆలయ అధికారులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులు, ఆలయ అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.



# ఫాజుల్ నగర్‌లో వర్షాల కోసం గ్రామ దేవతలకు పాలాభిషేకం

### ఘనంగా అన్నదానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని మరియు గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాల కోసం గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు, యువకులు, అన్ని కుల సంఘాల నాయకులు మరియు గ్రామ ప్రజలు ఏకమై గ్రామ దేవతలకు ఘనంగా పాలాభిషేకం చేశారు. గ్రామంలో పూర్వం నుండి వస్తున్న సాంప్రదాయం ప్రకారం వర్షాల కోసం కనికల అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బెల్లం పాకం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి కృపతో గ్రామానికి వరుణ దేవుడి కరుణ లభించి, సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని గ్రామస్తులు ఈ సందర్భంగా నమ్మకం వ్యక్తం చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం గుడి వద్ద గ్రామ ప్రజలందరికీ భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ భక్తిపూర్వక కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ వైస్ ఎంపీపీ, ప్రజాప్రతినిధులు అన్ని కుల సంఘాల నాయకులు, రైతు ప్రతినిధులు, గ్రామ యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంగళ హారతులు, నైవేద్యాలతో ఫాజూల్ నగర్ గ్రామంలో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో విలసిల్లాయి.




# ఎల్‌ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం గాంధీనగర్ కు చెందిన కూరగాయల అనిత అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు..నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడం తో పాటు ప్రభుత్వం నుండి 3,00,000 రూపాయల విలువ గల ఎల్‌ఓసి ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




# ప్రతినెలా 100కు పైగా మొబైల్ ఫోన్ల రికవరీ

### ఈ ఏడాది ఇప్పటివరకు 1.27 కోట్ల విలువైన 794 ఫోన్లు స్వాధీనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మొబైల్ ఫోన్ పోయిందని లేదా చోరీకి గురైందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సులభంగా తిరిగి పొందవచ్చని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర భరోసా ఇచ్చారు. ప్రస్తుత డిజిటల్ కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాకుండా బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు, కీలకమైన డేటాను కలిగి ఉండే అత్యంత ముఖ్యమైన పరికరమని ఆయన పేర్కొన్నారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు, గోప్యతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున, జిల్లా పోలీసు యంత్రాంగం మొబైల్ ఫోన్ల రికవరీపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని వివరించారు.

బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలనే లక్ష్యంతో ఇన్‌స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో, ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి నెల సగటున 100కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తోందని కొనియాడారు. జిల్లాలో రికవరీల గణాంకాలను వెల్లడిస్తూ.. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 30 రోజుల్లోనే ?21.76 లక్షల విలువైన 136 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామని, అలాగే ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు ?1.27 కోట్ల విలువైన 794 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గత ఏడాది కూడా సుమారు ?3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని గుర్తుచేశారు. సీఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 5075 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి, గుర్తించి సుమారు ?8.12 కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు విజయవంతంగా అప్పగించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృందాన్ని ఆయన అభినందించారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, కాలయాపన చేయకుండా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, దుర్వినియోగం కాకుండా సిమ్ కార్డును బ్లాక్ చేయాలని సూచించారు. అనంతరం సీఈఐఆర్ పోర్టల్‌లో ఫోన్ ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయాలని కోరారు. పోయిన మొబైల్ ఫోన్ల ద్వారా సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున, గుర్తుతెలియని లింకులు, అనుమానాస్పద కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రికవరీ అయిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు (ఫోన్: 8712686114) ని సంప్రదించి తమ మొబైల్ ఫోన్లను పొందవచ్చని తెలిపారు.




# బోనాల పలారం బండి కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి ఆహ్వానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఆదివారం నిర్వహించనున్న బోనాల పలారం బండి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని గొల్లవాడ యూత్ సభ్యులు బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆహ్వానాన్ని స్వీకరించి, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ఈ కార్యక్రమంలో గొల్లవాడ యూత్ సభ్యులు ఆంజనేయులు, రంజిత్, విశాల్, రాజేష్, సాయి యాదవ్, నితిన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# బూరుగుపల్లి గ్రామంలో సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన పెద్దకొడంగల్ ఎస్సై

### ప్రజల సహకారంతో గ్రామ భద్రతకు బలోపేతం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా నేరాల నివారణ, గ్రామ భద్రతను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో బూరుగుపల్లి గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామంలో 6 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీటీవీ కెమెరాలను పెద్దకొడంగల్ ఎస్సై జి. అరుణ్ కుమార్, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై జి. అరుణ్ కుమార్ మాట్లాడుతూ, సీసీటీవీ కెమెరాలు గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు నేరాల నియంత్రణలో అత్యంత సమర్థవంతమైన సాంకేతిక సాధనంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. సీసీటీవీ కెమెరాలు గ్రామ భద్రతకు నిరంతరం నిఘా ఉంచే "మూడో కన్ను" వంటివని, గ్రామంలోకి వచ్చే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడంలో, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో, అలాగే ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను త్వరితగతిన గుర్తించి పట్టుకోవడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నేరాల దర్యాప్తులో సీసీటీవీ దృశ్యాలు పోలీసులకు బలమైన సాక్ష్యాలుగా ఉపయోగపడతాయని, తద్వారా నేరస్థుల్లో భయం పెరిగి నేరాల నియంత్రణకు దోహదపడుతుందని వివరించారు. అలాగే గ్రామ భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు కూడా పోలీసులకు భాగస్వాములై సహకరించినప్పుడే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎస్సై పేర్కొన్నారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా నిధులు సమకూర్చి సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రతి గ్రామం కూడా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. చివరగా, బూరుగుపల్లి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేసిన గ్రామ సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ భద్రత కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావడం ఆదర్శప్రాయమని కొనియాడారు. బూరుగుపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని ఇతర గ్రామాలు కూడా ప్రజల భాగస్వామ్యంతో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేపట్టి భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు--పోలీసుల సమిష్టి సహకారంతోనే నేర రహిత, సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎస్పీ పేర్కొన్నారు.



## నాంపల్లి లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోచమ్మ బోనాల కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు 5వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం నాంపల్లి 5వ వార్డు పరిధిలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోచమ్మ బోనాల కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు 5వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ పాల్గొని సకాలంలో వర్షాలు పడి, పాడి పంట, గొడ్డు గోధా చల్లగా ఉండాలని, ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని , ఆ అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది అని కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ తెలిపారు.





## గడ్చిరోలికి సింగరేణి కోల్ బెల్ట్ పాఠం అవుతుందా?..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన గడ్చిరోలి జిల్లాలో జరుగుతున్న మైనింగ్ పనులు ఆపాలని మావోయిస్టుల కరపత్రాలు, బ్యానర్లు మూడు రోజుల క్రితం వెలుగులోకి రావడం కలకలం సృష్టించింది. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా ఎటపల్లి తాలూకాలోని కుండం వద్ద మావోయిస్టు అశోక్ పేరుతో వెలువడిన కరపత్రాలు, బ్యానర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సూర్జగడ్ కొండలో జరుగుతున్న మైనింగ్ ప్రాజెక్టుల పనులు, భూసేకరణకు వ్యతిరేకంగా ప్రజలు ఏకం కావాలని మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు. ఈ ఘటనతో అప్రమత్తమైన భద్రత బలగాలు గడ్చిరోలి జిల్లా ఎస్పీ ఎం. రమేష్ అధ్వర్యంలో ఎక్కడికక్కడ సోదాలు నిర్వహించారు. మీడియాతో మాట్లాడిన ఎం.రమేష్ నక్సల్ సానుభూతిపరుల పాత్ర ఉందనే అనుమానంతో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. హేతల్కాసా, కుద్రి, మొహర్లి ప్రాంతంలో మైనింగ్ పనుల కోసం డ్రోన్ ఆధారిత సర్వేలు జరుగుతున్నాయని ఇతర రాష్ట్రానికి చెందిన కొందరు వ్యక్తులు స్థానిక గ్రామస్థులను ప్రభావితం చేసి బ్యానర్లను పెట్టించి ఉండవచ్చని అన్నారు. మైనింగ్ ప్రాజెక్టులలో కార్మికులుగా, ఉద్యోగులుగా పనులు చేస్తున్న లొంగిపోయిన మాజీ మావోయిస్టులు, సామాన్యులు తమకు ఇచ్చే జీతాలు, కల్పించే వసతి, సదుపాయాల పట్ల నివురుగప్పిన నిప్పులా ఉండటం గాడ్చిరోలి జిల్లాలో కనిపిస్తుంది. అసంత్రుప్తిగా ఉన్న కార్మికులను, ఉద్యోగులను, ఇతర వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని ప్రాజెక్టులలో తమ ఉనికిని చాటుకోవడం కోసం మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతంలో కార్మిక సంఘాల నేతలను, అధికారులను హత్యలు చేసి తమ ఉనికి చాటుకున్న మావోయిస్టులు, కొన్ని శక్తులు కార్మికుల సమస్యల నెపంతో కోల్ బెల్ట్ రాజకీయాలను నేటికి శాసించడం బెల్ట్ ప్రజలకు గాంధారి పెట్టిన శాపం శాపంలా మారింది. కరపత్రాలతో కూడిన ఆజ్ఞాలు, హెచ్చరికలతో ప్రభుత్వ వ్యవస్థకు సమాంతరంగా అనధికార వ్యవస్థను నిర్మించి రెండు దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను, కొందరు ఎమ్మెల్యేలను, మంత్రులను ప్రభావితం చేస్తూ ఆర్గనైజ్డ్ క్రైమ్స్ చేస్తూ కోట్ల రూపాయలు వెనకవేసుకున్న ముఠా శక్తులు తమ అనుకూలమైన వారిని నాయకులుగా తయారు చేసి నిలబెట్టుకోవడం నిజమైన రాజకీయ పార్టీల నాయకులకు, కార్యకర్తలకు మొండిచేయి చూపడం బెల్ట్ లో విశేషం. స్వచ్ఛమైన గాలి, అటవీ ఉత్పత్తులతో అటవికే పరిమితమై బ్రతికిన గాడ్చిరోలి ప్రజలు ఇప్పుడు విద్య, ఉపాధి అవకాశాల్లో ముందున్నారు. చాలీచాలని జీతాలతో బ్రతుకుతున్న ఉద్యోగాలను, కార్మికుల సమస్యలను మరాఠీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం అంటూ జరిగితే మావోయిస్టుల కరపత్రాల పేరుతో పుట్టుకవచ్చే శక్తుల కుట్రలు మైనింగ్ ప్రాజెక్టుల నుండి మొదలై ప్రభుత్వాలకే సవాల్ గా మారే అవకాశాలు ఉన్నాయనేది సింగరేణి కోల్ బెల్ట్ నల్ల నేల అనుభవపూర్వకంగా చెబుతున్న పాఠం.




## ప్రవీణ్ కుమార్ ను సన్మానించిన జిఎం రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి కార్మికులు కష్టపడి పనిచేస్తూనే తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. మందమర్రి ఏరియాలోని కేకే ఓపెన్ కాస్ట్ గనిలో కన్వేయర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న డి.రవీందర్ కుమారుడు డి. ప్రవీణ్ కుమార్ ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి.ఎస్పీ గా ఎంపికయ్యారు. పెద్దపల్లిలో డీ.ఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా ప్రవీణ్ కుమార్ అలాగే ఆయన తండ్రి రవీందర్ ను ఏరియా జీఎం కార్యాలయంలో ఎన్. రాధాకృష్ణ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం శ్రీ రాధాకృష్ణ మాట్లాడుతూ ఒక సాధారణ సింగరేణి కార్మికుడైన రవీందర్ తన కుమారుడిని ఉన్నత చదువులు చదివించి, ఇంతటి ఉన్నత స్థాయికి చేర్చడం అభినందనీయం, ఆదర్శప్రాయం అన్నారు. డీఎస్పీగా ఎంపికైన ప్రవీణ్ కుమార్ తన వృత్తి జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజానికి ఉత్తమ సేవలు అందించాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. సింగరేణి కార్మికులందరూ గనుల్లో రక్షణ సూత్రాలు పాటిస్తూ సురక్షితంగా విధులు నిర్వహించాలని, తమ కుటుంబాలకు అండగా ఉంటూ పిల్లల భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జీఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## డీజే సౌండ్ సామగ్రి,టాటా ఏస్ వాహనం చోరీ కేసును ఛేదించిన బీబీపేట్ పోలీసులు

### ముగ్గురు నిందితుల అరెస్టు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తుజాల్పూర్ గ్రామంలో జరిగిన డీజే సౌండ్ సామగ్రి చోరీ కేసును బీబీపేట్ పోలీసులు వేగంగా ఛేదించి, ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, చోరీకి గురైన టాటా ఏస్ (మినీ గూడ్స్ క్యారియర్) వాహనంతో పాటు డీజే సౌండ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.తుజాల్పూర్ గ్రామానికి చెందిన తాడేం శ్రీధర్ (29) తనకు చెందిన భూలక్ష్మి టెంట్ హౌస్ నిర్వహిస్తున్నాడు. తేది 12.07.2026 రాత్రి సుమారు 10:30 గంటలకు తన టాటా ఏస్ వాహనం నెం. ఇూా 20 ఎదీ 2717ను షాప్ ముందు పార్క్ చేసి, షాప్‌కు తాళం వేసి ఇంటికి వెళ్లాడు.మరుసటి రోజు తేది: 13.07.2026 ఉదయం సుమారు 6:30 గంటలకు షాప్‌కు వచ్చి చూడగా షాప్ తాళాలు పగులగొట్టి ఉండటంతో పాటు, షాప్ ముందు పార్క్ చేసిన టాటా ఏస్ వాహనం కనిపించలేదు. అదేవిధంగా డీజే సౌండ్‌కు సంబంధించిన సామగ్రి కూడా చోరీకి గురైంది. దీంతో బాధితుడు బీబీపేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ఆదేశాల మేరకు, బిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ పర్యవేక్షణలో, బీబీపేట్ ఎస్‌హెచ్‌ఓ కొండా విజయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కేసు దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు, గ్రామస్తుల సమాచారం ఆధారంగా విచారణ కొనసాగించారు. ఈ క్రమంలో 15-07-2026 నాడు సిరిగాడ బ్రిడ్జి వద్ద బీబీపేట్ పోలీసు సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక టాటా ఏస్ వాహనం పోలీసులను గమనించి వెనుదిరిగి వెళ్లేందుకు ప్రయత్నించింది. అనుమానం రావడంతో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో డీజే సౌండ్ సామగ్రితో పాటు ముగ్గురు వ్యక్తులు ఉన్నారు.వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, 12-07-2026 నాడు బీబీపేట్ మండలంలోని తుజాల్పూర్ గ్రామంలో టాటా ఏస్ వాహనం మరియు డీజే సౌండ్ సామగ్రిని దొంగతనం చేసినట్లు అంగీకరించారు. అనంతరం ఆ సామగ్రిని తమ గ్రామానికి తీసుకెళ్లి దాచినట్లు తెలిపారు.విచారణలో భాగంగా పెద్ద నిజాంపేట్, భూంపల్లి, దిలాల్పూర్ మరియు రామాయంపేట్ ప్రాంతాల్లో కూడా డీజే సౌండ్ సామగ్రి చోరీలకు పాల్పడినట్లు నిందితులు వెల్లడించారు. దొంగిలించిన సామగ్రిని సిరిసిల్లలో విక్రయించేందుకు తీసుకెళ్తున్న సమయంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.పట్టుబడిన ముగ్గురు నిందితులలో ఒకరు మేజర్, ఇద్దరు బాల నేరస్థులు. మేజర్ నిందితుడిపై చట్టప్రకారం కేసు నమోదు చేయగా, బాల నేరస్థులను జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం--2015 నిబంధనల ప్రకారం సంబంధిత జువెనైల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపరిచారు.జిల్లా ఎస్పీ అభినందనలుఇట్టి కేసును అత్యంత చాకచక్యంగా దర్యాప్తు చేసి, తక్కువ సమయంలోనే నిందితులను అరెస్టు చేసి, చోరీకి గురైన టాటా ఏస్ వాహనం, డీజే సౌండ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్న బీబీపేట్ ఎస్‌హెచ్‌ఓ కొండా విజయ్, బిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ మరియు కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



## పోలీస్ బందోబస్తు తో 12 వ్యాపార షెడ్లు కూల్చివేత

### అక్రమార్కుల్లో దడ అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తాం

### మున్సిపల్ కమిషనర్ పర్వతాలు

### నోటీసుల తర్వాతే కూల్చి వేతలు చేపట్టాం: టీపీఓ వినీత్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు బుధవారం కొరడా జులిపించారు. ఎన్నో ఏళ్లుగా కబ్జాలు చేసి అక్రమ షెడ్లను నిర్మించిన వాటిని మునిసిపల్ అధికారులు ఎట్టకేలకు బుధవారం పోలీస్ బందోబస్తు తో తొలగించారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతల అనుచరుల షెడ్లను 19వ వార్డులో రామారెడ్డి రోడ్డుకు వెళ్లే రోడ్డులో ఏర్పాటు చేసుకున్న షెడ్లను మున్సిపల్ అధికారులు తొలగించారు. అనుమతులు లేకుండా నిర్మించిన 12 వ్యాపార షెడ్లను పోక్లేన్లతో కూల్చివేయడం పట్టణవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.సంఘటన స్థలానికి మున్సిపల్, రెవెన్యూ, పోలీసు అధికారులు భారీగా చేరుకుని ముందస్తు భద్రతా చర్యల మధ్య కూల్చివేత చేపట్టారు. కూల్చివేసిన నిర్మాణాలకు ముందుగానే షోకాజ్ నోటీసులు, అనంతరం ఫైనల్ నోటీసులు జారీ చేశారు. చట్టబద్ధమైన అనుమతులు లేదా సముచిత వివరణ ఇవ్వకపోవడంతో మున్సిపల్ చట్టం ప్రకారం కూల్చివేత చేపట్టినట్లు పట్టణ ప్రణాళిక అధికారి వినీత్ తెలిపారు.
పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలను గుర్తించి రాత్రికి రాత్రే షెడ్లు నిర్మించడం, అనంతరం వాటిని అద్దెకు ఇచ్చి ఆదాయం పొందడం కొంతకాలంగా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరు వ్యక్తులు కలిసి సిండికేట్‌గా ఏర్పడి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారనే ప్రచారం పట్టణంలో వినిపిస్తోంది. కొందరు అధికారుల అవినీతి కారణంగా అక్రమ నిర్మాణాలు పెరిగాయని ఆరోపిస్తూ, దీనిపై సమగ్ర విచారణ జరపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.ఇక అక్రమాలకు చోటు లేదుమున్సిపల్ కమిషనర్ పర్వతాలు మాట్లాడుతూ, తమ దృష్టికి వచ్చే ప్రతి అక్రమ నిర్మాణంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా సరే మినహాయింపు ఉండదని స్పష్టం చేశారు. ప్రజలు అక్రమ నిర్మాణాల సమాచారం అందించాలని కోరారు. టీపీఓ వినీత్ మాట్లాడుతూ, ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేశామని, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కూల్చివేత తప్పదని హెచ్చరించారు. ఇప్పటికే నోటీసులు అందుకున్న మరికొన్ని నిర్మాణాలపై కూడా త్వరలో చర్యలు ఉండవచ్చనే చర్చ పట్టణంలో సాగుతోంది. 12 అక్రమ షెడ్ల నిర్మాణాలను తొలగించడంతో అక్రమ నిర్మాణదారుల్లో ఆందోళన మొదలైంది. మొక్కుబడిగా అక్రమ నిర్మాణాలను కొన్నిటిని తొలగించి మున్సిపల్ అధికారులు మమ అనిపిస్తారా అనేది వేచి చూడాల్సిందే.



## ప్రజల కోసం పని చేద్దాం - డాక్టర్ సంధ్యారాణి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్ మురళీకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ సంధ్యా రాణికి నూతన కమిషనర్ పుష్పగుచ్చం అందచేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సంధ్యారాణి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రజల కోసం అందరం కలిసి పని చేయాలని అన్నారు. రాజకీయ జోక్యం లేకుండా అన్ని వార్డులను ఒకే రకంగా తీర్చిదిద్దాలని సూచించారు. బదిలీ పై వెళ్తున్న కమిషనర్ మారుతి ప్రసాద్ ను క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ డాక్టర్ సంధ్యా రాణి సహా ఇతర కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది కాంట్రాక్టర్స్ కలిసి సన్మానం చేశారు.

